# కర్నూలు | నంద్యాల వార్త




15 సెప్టెంబర్, 2022 గురువారం పేజీలు 4


## 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి పరవళ్లు త్రొక్కుతున్న గంగమ్మ..



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్14, ప్రభాతవార్త** శ్రీశైలం జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి గంగమ్మ ఎగిసిపడుతూ పరవళ్ల త్రొక్కుతుంది. జల ఉధృతితో కృష్ణమ్మ తోనికిసులాడుతుంది. ఈక్రమంలోనే కృష్ణమ్మ పరుగులను సందర్శకులు తిలకిస్తూ మురిసిపోతున్నారు. జలసవ్వడితో నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్ది పెరుగుతుంది. శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి ఇంజనీర్లు స్పిల్‌వే గుండా 2,79,830 క్యూసెక్కుల నీరు సాగర్‌కు తరలుతుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 2,16,614 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 29,890 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 50,484 క్యూసెక్కుల నీరు, మొత్తం 2,96,988 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసి లుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3637 టియంసిలుగా నమొదు అయింది. వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహం తో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగు తుంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,590 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

# నీచపు రాజకీయాలు చేయడం మా నైజం కాదు..!

- నిజం నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా..
- మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చాలెంజ్



**నీచపు రాజకీయలు చేయడం మా నైజం కాదని ఈవాళ రాజకీయలు నీచపురాజకీయాలు చేయాల్సి వస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని నంద్యాల శానస సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. దిగజారుడు రాజకీయాలు, ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత వ్యాఖ్యాలు, అరోపణలు చేయడం మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తగదని అరోపణలు రుజువుచేస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చాలెంజ్ విసిరారు..!**

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్తః** నీచపు రాజకీయలు చేయడం మా నైజం కాదని ఈవాళ రాజకీయలు నీచపు రాజకీయాలు చేయాల్సి వస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని నంద్యాల శానస సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. దిగజారుడు రాజకీయాలు, ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత వ్యాఖ్యాలు, అరోపణలు చేయడం మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తగదని అరోపణలు రుజువుచేస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చాలెంజ్ విసిరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియాసమావేశం ఏర్పాటు చేసి తనపై అసత్య అరోపణలు చేశారని పేర్కొన్నారు. కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో నిందితులను కడప సెంట్రల్ జైలులో తాను కలిసినట్లు మీడియా ముందు వెల్లడించడం విడ్డూరంగా ఉందన్నారు. తాను సెంట్రల్ జైలుకు వెళ్లినట్లు రుజువుచేస్తే రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. లేనిపక్షంలో రాజగోపాల్‌రెడ్డి తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలిపారు. సెంట్రల్ జైలు అది అత్తగారి ఇల్లు కాదని జైలులో ఏవరినైనా కలువలంటే నిబంధనలుంటాయని అధారాలతో సహా రికార్డులలో నమోదుతో పాటు సిసి కెమెరాలు ఉంటాయని అందరికి తెలుసు అన్నారు. అపద్దపు అరోపణలు చేయడం మల్కిరెడ్డికి ఏమాత్రం తగదన్నారు ఇలాంటి మాటలు పలకడం దిగజారుడు అరోపణలు చేస్తారని తాను ఎన్నడు కూడ అనుకోలేదని తనపై చేసిన అరోపణలు తీవ్రంగా ఖండించారు. లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా అరోపణలు చేసి అభూత కల్పనలు చేయడం ఆయనకు సరికాదన్నారు. గతంలో ఎన్నికల సమయంలో చాల మంది శిల్పా కుటుంబంపై అనేక అరోపణలు చేశారు. ఇప్పటికి ఏవరు రుజువుచేయలేక పోయారన్నారు. శిల్పా కుటుంబం అంటే విలువలతో కూడిన రాజకీయం చేయడం. రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని ప్రొత్సహించడం మాఇంటా వంట లేదన్నారు. నిబద్దతతో, నిష్టతతో పేద ప్రజానీకానికి సేవలు చేయడానికే వచ్చామే తప్పా, అవినీతి అక్రమాలు, రౌడీయిజాలకు పాల్పడడం మానైజం కాదన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా నంద్యాల్లో ప్రెస్‌మీట్ పెట్టడం కుదరలేదన్నారు. రాజగోపాల్‌రెడ్డికి పదిరోజులు గడువుఇస్తున్నామని తనపై చేసిన అరోపణలు రుజువు చేయాలని లేనిపక్షంలో బహిరంగంగా, మీడియా ముఖంగా తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలిపారు. అసత్యపు అరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాను కూడ స్థాయిని మించి, వయసును మరిచి మాట్లాడగలనని గుర్తించుకోవాలన్నారు. అయితే సభ్యత, సంస్కారం విలువలు ఉన్నాయని పేర్కొన్నారు.

## ఎసిబి వలలో అవినీతి ఎస్సై..!

: రూ.50వేలు లంచం తీసుకుంటూ..
పట్టుబడిన సి బెళగల్ ఎస్సై..



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త ః** ఇంటి స్థలం వివాదంలో బాధితులకు న్యాయం చేస్తానని లంచం డిమాండ్ చేసిన సి బెళగల్ ఎస్సై శివంజల్‌ని కర్నూలు జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం కర్నూలు నగరంలోని ఎ క్యాంప్ మాంటెసరి స్కూల్ నందు బుధవారం చోటుచేసుకుంది అని ఎసిబి డిఎస్పీ శివ నారాయణ స్వామి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం సి బెళగల్ మండలంకు బురాన్ దోడ్డి గ్రామానికి చెందిన ప్రకాష్ ఆచారి అనే వ్యకి తన ఇంటి పక్క స్థల వివాదంలో సి బెళగల్ పోలీస్ స్టేషన్ అశ్రయించి ఎస్సై శివంజల్ స్థల వివాదాన్ని పరిస్కరించాలని కోరి అందుకు సంబంధించి డాక్యుమెంట్లను చూపారు. స్థల వివాదాన్ని పరిష్కరించాలంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు. దింతో కంగు తిన్న ప్రకాష్ ఆచారి ఆ సోమ్ము ఇచ్చేందుకు మొదట నిరాకరించాడు. ఆ తర్వాత



విషయమును కర్నూలు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తీసు కొచ్చాడు. సి బెళగల్ ఎస్సై శివంజల్ కు మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారం సోమ్ము ఇచ్చేందుకు బధితుడు అంగీకరించి ఆ డబ్బును ముట్ట చెప్పడంలో భాగంగా బధితుడు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారపేట ఎ క్యాంప్ మంటెసరి స్కూల్ ప్రాంగణంలో ఎస్సై బాధితుల నుండి రూ.50వేలు లంచం తీసుకుంటున్న సమాయంలో రెడ్ హ్యాండెడ్‌గా ప్రత్యేక నిఘాతో పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ ఇంతీయాజ్ బాషా కానిస్టేబల్ తదితరులు పాల్గోన్నారు.



## కొలిచిన వారికి కొంగు బంగారం..
## చింతలాముని నల్లారెడ్డి

: రేపటి నుంచి ఐదు రోజుల పాటు దశిమి మహోత్సవం

**కొలిచివారికి కొంగు బంగారం, భక్తుల కొర్కెల తీర్చే కలియుగదైవంగా చింతలాముని నల్లారెడ్డిస్వాములు వారికి భక్తులు నమ్ముతారు.. భాద్రపద మాసంలో ఆదోని డివిజన్‌లో అత్యంత వైభంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశిమి ఉత్సవానికి ప్రత్యేకత ఉంది. ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. దశిమి మహోత్సవం ఈనెల 15నుంచి 19వ తేదీ వరకు జరుగును.15వ తేదీన రాత్రి 2గంటలకు పల్లకి సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.16వ తేది దశిమి ఉత్సవం జరుగును 17వతేదిన సాంస్క్రతిక కార్యక్రమాలు,18వతేదిన పారువేట ఉత్సవం,19వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశిమి ఉత్సవం ముగుస్తుంది.**



**గోనెగండ్ల సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కొలిచివారికి కొంగు బంగారంగ, భక్తుల కొర్కెల తీర్చే కలియుగదైవంగా చింతలాముని నల్లారెడ్డిస్వాములు వారికి భక్తులు నమ్ముతారు భాద్రపద మాసంలో ఆదోని డివిజన్‌లో అత్యంత వైభంగా జరిగే ఉత్స వాల్లో గోనెగండ్ల దశిమి ఉత్స వానికి ప్రత్యేక ఉంది. ఈ ఉత్స వాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. ఇప్పటికే స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించారు. దశిమి మహోత్స వం ఈనెల 15నుంచి 19వ తేదీ వరకు జరుగును. 15వ తేదీన రాత్రి 2గంటలకు పల్లకి సేవతో స్వామి వారి ఉత్స వాలు ప్రారంభమవుతాయి. 16వ తేది దశిమి ఉత్స వం జరుగును 17వతేదిన సాంస్క్రతిక కార్యక్రమాలు, 18వతేదిన పారువేట ఉత్స వం, 19వ తేదిన ఆరాధన ఉత్స వంతో స్వామివారి దశిమి ఉత్స వం ముగుస్తుంది.

**స్వామి వారి జీవిత చరిత్రః**
చింతలాముని, నల్లారెడ్డి స్వాములు ఇద్దరు గురుశిష్యులు వారు చిన్న నాటి నుంచి చూపిన మహిమలను ఈప్రాంతవాసులు కథలుగా చెప్పుకుంటారు. 15వ తేదిన తెల్లవారు జామున జరుగు స్వామి వారి ఆశ్వసేవా ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. ఆశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో పూజలు చేస్తారు. అనంతరం రాత్రి 2 గంటలకు ఓబులేష్ స్వామి దేవాలయం నుంచి ఆశ్వాన్ని మేళతాళలతో ఊరేగిస్తు చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంటారు. ఆ దారిలో భక్తులు ఆశ్వాన్ని పళ్లు, పూలు సమర్పిస్తారు. ఆశ్వం కదిలే కదలికలను బట్టి ఆఏడాది పాడి పంటలు ఉంటాయిని భక్తులు నమ్మకం.

**– భక్తులకు ప్రత్యేక సదుపాయాలు ః**
ఏపీ నుంచి కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హజరవుతారు. కావున వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయ నిర్వహకులు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఉచిత బోజన సౌకర్యం, రాత్రి బస కార్యక్రమాలు చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మోహన్‌కిశోర్‌రెడ్డి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి..

- విద్యార్థులకు తాగునీరు, వైద్యం, విద్య అందించండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఉన్నతాధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వసతి గృహాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.వెంకటరమరణ, గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీదేవి, సాంఘీక ఉపసంచాలకులు చింతామణి, బిసి వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గిరిజన సంక్షేమాధికారి ఉశేనయ్యలున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 45 కస్తూరిబా విద్యాలయాలు, 6 సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, 34 బిసి వెల్ఫేర్ వసతి గృహాలు, 16 గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదన్నారు. ప్రధానంగా తాగునీరు. టాయిలెట్స్, విద్యుత్, కిటికీలకు మెస్, ప్రభుత్వ మెను ప్రకారం అహార పదార్థాలు వడ్డించాలని తెలిపారు. బేతంచెర్ల, పాములపాడు, మిడుతూరు, పాణ్యం కెజిబివిల్లో అర్వోలు పనిచేయడం లేదని ప్రిన్సిపాళ్లు కలెక్టర్ దృష్టికి తేగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారిని అదేశించారు. ఆత్మకూరు, జూపాడుబంగ్లా మండలాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు బహీర్భూకి వెళ్లకుండా ఉన్నటాయిలెట్లను మరమ్మత్తులు చేసి వినియోగించుకోవాలని అదేశించారు. లక్ష్మాపురంలో తాగునీటి సమస్య ఉన్న విషయానిన కలెక్టర్ దృష్టికి తేగా నీటి కొళాయి కనెక్షన్ ఇప్పించుకోవాలని అదేశించారు. జిల్లా 38 సోషల్



వెల్ఫేర్ హాస్టళ్ళకు గాను 27 హాస్టళ్ళకు ఆర్వో ప్లాంట్లు పనిచేయడం లేదని తెలపగా నిధులు మంజూరుకాకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడిని కలెక్టర్ అదేశించారు. అన్ని విద్యాలయాల్లో పారిశుద్ధ చర్యలు పకడ్బందిగా చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో రక్తహీనత గుర్తించి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ప్రతివిద్యాలయంలో ఎఎన్‌ఎంల ద్వారా సరఫరా చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను అదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి రూ.310 కోట్లు..!

- మేయర్ బి వై రామయ్య

**కర్నూలు మునిసిపాలిటి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్తః** కర్నూలు పట్టణంలోని నగర పాలక సంస్థ అధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నగర సమస్యలపై వాడివేడిగా చర్చజరిగింది. వార్డుల అభివృద్ధికి కార్పొరేటర్ల అభిష్టం మేరకు ముందుకెళ్తామని నగరాభివృద్ధికి రూ.310 కోట్లు ఖర్చుచేయనున్నట్లు నగర మేయర్ బి వై రామయ్య తెలిపారు. సమావేశానికి పాణ్యం ఎమెల్యే రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కోడూమురు ఎమ్మెల్యే సుధాకర్‌లు హాజరయ్యారు. సమావేశంలో అభివృద్ధి పనుల గురించి వివరించారు. తుంగభద్ర పుష్కరాల్లో మిగిలిన బడ్జెట్ రూ.28 కోట్లు నూతన కార్యాలయ నిర్మాణానికి ఆమోదించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నరసింహారావు పేటలోని 13 సర్వేల నందు 16 అడుగుల మేర అక్రమణలో ఉన్న స్థలంను మార్కెట్ విలువ ప్రకారం కట్టాలని కలెక్టర్ అదేశించినట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీలో వాటర్ వర్క్స్ పక్కనున్న 5.00 స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు గతంలో ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ప్రభుత్వ అదేశాలతో కేటాయించగా నిబంధనలకు విరుద్ధంగా ఆ స్థలంలో ఎటువంటి అభివృద్ధి చేయనందున ఓపెన్ స్పేస్‌తో కలిసి ఉన్న ఎ 1.44 సెంట్ల భూమిని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు అమోదించారు. నీటి సరఫరా వీధి దీపాలకు విద్యుత్ సరఫరా చేయడంలో ఆశాఖకు ముందస్తుగా చెల్లించేందుకు అనుమతి కోరారు. సమావేశంలో 20 తీర్మాణాలను అమోదించారు.



ఎగ్జిబిషన్ మైదానాన్ని అద్దెకిచేందుకు నాలుగు క్యాటగిరిలుగా విభజించారు. ఒక్కొక్క క్యాటగిరికి ఒక్కొక్క రేటు నిర్ణయిస్తు 8 నిబంధనలతో కూడిన మార్గదర్శకాలకు అమోదం తెలిపారు.




## ప్రగతి వారధులు..
## ఇంజనీర్‌లు..

- ప్రజ్ఞా శిఖరం..అపార విజ్ఞాన భాండం..మోక్షగుండం..
- ఇంజనీరింగ్ రంగానికి పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరుడు..
- నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి..

**కోసిగి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** "ఎలాంటి అత్యాధునిక పరికరాలు, టెక్నాలజీ లేని సమయాల్లో నాటి ఇంజినీర్లు, స్థపతులు నిర్మించిన కట్టడాలు శతాబ్దాలు దాటినా చెక్కు చెదరకుండా చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.. ఇంజినీర్లు అంటే ప్రగతి వారధులే కాదు. సమాజ వారధులు కూడా.. కాలానుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అద్భుత కట్టడాలు, ప్రాజెక్టులతో దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించే వారు ఇంజనీర్లు.. భారతీయ తొలి ప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. ఇంజనీరింగ్ రంగంలో భారతదేశానికి కీర్తి కిరీటంలా నిలిచారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. నదులపై నిర్మించిన ఆనకట్టలు.. ప్రజ్ఞకు తార్కాణంగా నేటికీ నిలిచి ఉన్నాయి.. 1861 సెప్టెంబరు 15వతేదిన విశ్వేశ్వరయ్య జన్మించారు. ఆయన జయంతి రోజున ఏటా ఇంజనీర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు"..

**సామాన్య కుటుంబంలో పుట్టి:**
సామాన్య కుటుంబంలో పుట్టిన మోక్షగుండం స్వయంకృషితో ఉన్నత స్థాయి సాంకేతిక ప్రజ్ఞా మూర్తిగా పేరు గడించారు.. సివిల్ నిర్మాణాలు, నీటిపారుదల, వరదల నివారణ కోసం ప్రత్యేక నిర్మాణాలు ఇలా ఎన్నో విశిష్టమైన కట్టడాల నిర్మాణంతో..

2లో

## నిబంధనలు పాటించండి చలనాల నుండి విముక్తి పొందండి..



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని వాహదారులైన ప్రజలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలను ఉంచుకుని నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించి చాలనాల నుండి విముక్తి పోందాలని అని ట్రాఫిక్ డిఎస్పీ రవింద్రబాబు పేర్కోన్నారు. ఆయన తెలిపిన వివారాల మేరకు గత కొన్ని సంవత్సరాలుగా నిబంధనలు పాటించని వాహన దారులకు ప్రభుత్వం నుండి చలనాలు వేయబడ్డాయి వాటికి సంబంధించి చలనాలను చెల్లించని పెండింగ్ చలనాలను క్లియర్ చేసి ప్రకియ కొనసాగుతుందని ఆయన పేర్కోన్నారు దాంట్లో భాగమే నగరంలోని అనేకచోట్ల వాహనాల చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. నగరంలోని వాహనాదారులు నిబంధనల ప్రకారం వాహనాలను నడపాడాలని రంగ్ రూట్ లలో ప్రయాణం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలు, ఫైన్ల బారిన పడకూడదని డిఎస్పీ రవింద్రబాబు నగర ప్రజలకు తెలియజేశారు.



## రామాపురంలో పారిశుద్ధ్యం పడకేసింది..

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్తః** ప్రస్తుత వర్షాకాలంలో మండలంలోని శింగవరం గ్రామ సచివాలయ పరిధిలోని రామాపురం గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామాల్లోని ప్రజలు, చిన్నారులు, వృద్ధులు అంటురోగాల భారీనపడి డెంగ్యూ, మలేరియా వ్యాధులతో అల్లాడుతున్నప్పటి సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కోసం లక్షలు ఖర్చుచేసి సిసిరోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తుంటే సంబంధిత అధికారులు వాటి నిర్వహణలో బేషరతుగా ఉంటున్నారు. గ్రామాల్లో లక్షల రూపాయలు హెచ్చించి డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేస్తే వాటిని శుభ్రం చేయించేవారు ఉండి చేయించకపోవడం గమనార్హం. డ్రైనేజి వ్యవస్థ గ్రామంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్నట్లు అన్నచందంగా తయారైంది. గ్రామాల్లో సిసిరోడ్లపై మురికినీరు దుర్వాసన వెదజల్లుతుంది. తద్వారా అంటురోగాలు ఏర్పడే అవకాశాలున్నాయి. గ్రామంలో డ్రైనేజీ శుభ్రం చేయించిన దాఖలాలు ఎక్కడ కనబడడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ చెత్తా చెదారంతో నిండుకుండలా మారింది. గ్రామంలోని ప్రజలు దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. గ్రామంలో ప్రధాన రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ చెత్తవేశారు. గ్రామంలోని మంచినీటి ట్యాంకు చుట్టు పిచ్చిమొక్కలు




పెరిగి అపరిశుభ్రంగా తయారైంది. వాటిచుట్టు పరిశుభ్రంగా ఉంచే నాధుడే కరువయ్యారు. గ్రామంలో ఇన్ని సమస్యలున్నప్పటికి గ్రామస్థాయి అధికారులలైతేనేమి, మండలస్థాయి అధికారులు చుట్టపుచూపుగా వచ్చిపోతున్నారే తప్పా సమస్యలను పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని రామాపురం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రగతి వారధులు.. ఇంజనీర్‌లు..

(మొదటి పేజీ తరువాయి)

ఇతర దేశాల సాంకేతిక నిపుణుల ప్రశంసలు పొందారు. 1861లో కర్ణాటకలోని కోలార్ జిల్లాలో జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ప్రకాశం జిల్లా మోక్షగుండం గ్రామానికి చెందిన వారే..అయితే ఆయన బెంగళూరు, పూణెలలో విద్యాభ్యాసం చేసి సివిల్ ఇంజనీరింగ్‌లో ప్రతిభ చూపారు. ప్రత్యేకించి నీటిపారుదల నిర్మాణాలపై అధ్యాయనం చేసిన ఆయన ఆ రంగంలో సమకాలిన ఇంజనీర్ల కంటే ఎంతో ఉన్నత స్థానంలో నిలిచారు. 1908లో మైసూరు మహారాజు తన రాష్ట్రంలోని రాజ్యసభ చీఫ్ ఇంజనీరుగా నియమించారు. ఆయన మార్గదర్శకత్వంలోనే కావేరి నదిపై కృష్ణరాజసాగర్ నిర్మించారు. 1912లో మైసూరు దివాన్ అయ్యారు. కర్ణాటకలో ఆయనదైన ముద్రగల నిర్మాణాలెన్నో నేటికి అందరినీ ఆకర్సిస్తూ చెక్కుచెదరకుండా ఉన్నాయి..

**ప్రతిభ చాటిన ఇంజనీరు మోక్షగుండం:** మనిషికి కూడు, గుడ్డతో పాటు నీడ కూడా అవసరమే.. సమాజం అభివృద్ధి చెందేకొద్ది.. ఇళ్లతోపాటు మానవుని మనుగడకు ఎన్నో కట్టడాలు అవసరమవుతాయి.. కర్మాగారాలు, ప్రాజెక్టులు, కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు ఇలా ఎన్నో నిర్మాణాలతో ఇంజనీర్లు తమ ప్రతిభ, ఉనికిని చాటుతూనే ఉన్నారు..తన ప్రతిభతో భారతదేశంలోనే గాక ప్రపంచంలోని మరెన్నో దేశాల ప్రశంసలు పొందిన ఉన్నత స్థాయి ఇంజనీరు మన మోక్షగుండం విశ్వేశ ్వరయ్య.. ఉమ్మడి నైజం మద్రాసు హైదారాబాద్ మహానగరంలోని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల వరదల నుంచి కాపాడేందుకు ఈ రెండు ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహామేధావి మోక్షగుండం..యూరప్‌లో సెలవులు ఆస్వాదించడానికి వెళ్లి నవాబ్ అభ్యర్థన మేరకు వెనక్కి వచ్చి కట్టించిన ప్రత్యేక ప్రాజెక్టులు ఇవి.. అప్పట్లో ఆయన హైదరాబాద్‌కు కానుకగా ఇచ్చిన డ్రైనేజీ వ్యవస్థ నేటికి అమలవుతోంది.. ఇంజనీర్‌గా మోక్షగుండం సాధించిన అతిపెద్ద విజయాలలో ఇవి కొన్నే..

**తిరుమల మొదటి ఘాట్‌రోడ్డు విశ్వేశ్వరయ్య ఘనతే:** నాడు కారడవిగా ఉండే తిరుమల కొండ నేడు సుందర ప్రాంతం.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం.. నడక మార్గాలు సరిగా లేని రోజుల్లో డోలీ వ్యవస్థలో తక్కువ సంఖ్యలో జనం తిరుమలకు చేరుకునేవారు..ఆధునాతన రోడ్డు మార్గం అందుబాటులోకి రావడంతో నేడు రోజుకు లక్షలాది మంది భక్తులు తిరుమలకు వచ్చే పరిస్థితులు వచ్చాయి.. కొండలు, బండలతో కూడిన ఎతైన ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టడంలో ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్యుడు..తిరుమలలో వెలసి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అవసరమైన మొదటి ఘాట్‌రోడ్డును వేయడంలో మోక్షగుండం ఘనత సాధించాడు..1944వ సంవత్సరంలో మొదటి ఘాట్‌రోడ్డును అందుబాటులోకి తీసుకురావడంతో తిరుమల కొండకు ప్రయాణ మార్గం సులువైంది.. అభివృద్దిలో ఘాట్‌రోడ్డు ముఖ్యపాత్ర పోషించాయి.. దీంతో నల్ల బుద్ద బస్సులు తిరుమల కొండెక్కాయి.. అప్పటి మద్రాసు ఉమ్మడి బ్రిటీష్ గవర్నర్ ఆర్థర్‌హోప్ నేతృత్వంలో ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్వయానా తొలి ఘాట్ రోడ్డు రూపకల్పన చేసారు. ఇందు కోసం రూ.18 లక్షలు ఖర్చు చేసారు. మొదటి ఘాట్‌రోడ్డు నిర్మాణంలో మోక్షగుండం తన మేధస్సుతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంతో జాగ్రత్తగా నిర్మించారు. కొండ చరియలకు దూరంగా, 52 మలుపులతో మొదటి ఘాట్‌రోడ్డు నిర్మాణం చేసారు..ఈ ఘాట్‌రోడ్డు నిర్మాణంతో కలియుగ దేవుడిగా కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం స్వామి వారి భక్తులకు కలిగించి ఘనత మోక్షగుండందే..

**భారత రత్న:** భారతదేశానికి విశిష్ట సేవలందించిన ముగ్గురు గొప్ప ఇంజనీర్లుగా సర్ ఆర్థర్ కాటన్, కెఎల్.రావ్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలు చరిత్రలో నిలిచిపోతారు.. విశ్వేశ్వరయ్య ప్రజలకు చేసిన సేవలకు గానూ బ్రిటిష్ ప్రభుత్వం తరుపున ఐదవ కింగ్ జార్జినైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంఫైర్ బిరుదునిచ్చి సత్కరించాడు.. 1955లో ఆయనకు భారతరత్న లభించింది.. ఇంజనీరుగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మరియు విశిష్టమైన నిర్మాణాలను దేశానికందించిన విశ్వేశ్వరయ్య భారతదేశపు పునర్మిర్మాణం, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అనే గ్రంధాలను రచించారు.. 8 విశ్వవిద్యాలయాలు వీరికి గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేసాయి.. అతని సేవలకు గుర్తింపుగా వారి జయంతిని దేశమంతటా ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు..

**ఇంజనీరుగా విశేష కృషి :** ఇంజనీరుగా బొంబాయి(ముంబై) పట్టణాభివృద్ధికి విశేష కృషి చేసారు.. 1903లో పూణే నగరానికి నీటిని సరఫరా చేసే పథకానికి రూపకల్పన చేసిన విశ్వేశ్వరయ్య ఖడక్ వాస్లా వద్ద ఆనకట్టకు ప్రమాదం లేకుండా నీటి ప్రవాహానికి తగినట్లుగా పనిచేసేలా మరియు అధిక నీటిని నిల్వ చేసేలా ఆటోమేటిక్ వరదగేట్లు నిర్మించి అందరి దృష్టినాకర్షించారు.. ఇది ప్రపంచ ఇంజనీర్ల మన్ననలను పొందిది..విదేశాల్లో కూడా అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి విదేశీ ఇంజనీర్ల మెప్పును పొందారు..

**ఆదర్శ సాంకేతిక నిపుణులెక్కడ:** సాంకేతిక నిపుణుడు(ఇంజనీర్) అంటే అందరికీ అన్ని వేళలా తన ప్రతిభతో సాంకేతిక సేవలందించే వాడు.. అలాంటి ఇంజనీర్లు రాబోయే కాలంలో వచ్చే సమస్యలను సైతం దృష్టిలో ఉంచుకుని ఏ ప్రాజెక్టునైనా ఏ సాంకేతిక పనినైనా స్థిరంగా, నాణ్యతగా చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ విధుల్లో భాగంగా అంకితభావం, ప్రణాళికా బద్ధంగా ప్రాజెక్టును పూర్తి చేయడం, దీంతో పాటు సృజనాత్మకతతో కూడిన ప్రాజెక్టులను రూపొందించడం వంటివి ప్రధాన లక్షణాలు. నాటి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానానికి పూర్వం నుంచి కూడా ఈ సాంకేతికనిపుణులు నగరాల రూపకల్పనలోనూ, నీటిపారుదల, కమ్యూనికేషన్ తదితర విభాగాల్లో సాంకేతికత, సృజనాత్మకతతో కూడిన మాస్టర్ ప్లాన్‌లను రూపొందించేవారు. శతాబ్దాల క్రితం సాంకేతిక పరికరాలు కూడా సరిగ్గా లేని రోజుల్లో నిర్మించిన అనేక భారీ నిర్మాణాలు నేటికీ చెక్కుచెదరలేదంటే అందుకు కారణం విధులు, బాధ్యతల్లో నాటి ఇంజనీర్లు చూపిన అంకితభావం.. దూరదృష్టి.. కానీ ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే ఇంజనీరింగ్ విద్య ఆరంభం నుంచే అంతా కార్పొరేట్ చదువులమయంగా మారిపోయింది. మోక్షగుండం జయంతి నాడు ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు దండలు వేసి నివాళులు అర్పించడం తప్ప ఆయన దారిలో నడుస్తున్న వారు కనిపించడం లేదని చెప్పవచ్చు..

## 45మందికి చెక్కులు పంపిణీ



**బనగానపల్లె, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం 45మంది లబ్దిదారులకు రూ.25,05,500ల విలువ గల చెక్కులను పంపిణీ తమ నివాసం వద్ద చేశారు.వివిధ అనారోగ్య పరిస్థితులతో ఇబ్బందిపడుతున్నవారిని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 14వ విడతలో భాగంగా లబ్దిదాఆరులకు చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో 798మంది లబ్దిదారులకు రూ.3,78,47,500లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించినట్లు ఆయన తెలిపారు.ఆరోగ్యశ్రీ ద్వారా 3వేల జబ్బులకు పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తున్నారని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిదని ఆయన తెలియజేశారు.ఆరోగ్యశ్రీ పరిధిలో లేని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కొంతమేరకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.బనగానపల్లె పట్టణంలో రూ.22కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని త్వరలోనే దానిని ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,అంబటి రవిరెడ్డి,తుమ్మలపెంట లక్ష్మిరెడ్డి,మాలి,అల్తాఫ్, యనకండ్ల సుబ్బరాయుడు,వేములపాడు సురేష్,లియాఖత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లుగుండు జడ్పీ హైస్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు

**వెల్దుర్తి, సెప్టెంబర్14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్లుగుండు జడ్పీ హైస్కూల్‌లో బుధవారం హిందీ దివస్ వేడుకలు హిందీ ఉపాధ్యాయినీ కె.స్వయంప్రభ అధ్యక్షతన నిర్వహించారు.విద్యార్థులకు చిత్రలేఖనం,వకృత్వపు పోటీలు,జనరల్‌నాలెడ్జ్,వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.అనంతరం హిందీ ఉపాధ్యాయినీ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు.జాతీయబాషకు తగిన గౌరవం కల్పించాలని విద్యార్థులకు ఆమె సందేశమిచ్చారు.వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఆధ్వర్యంలో పట్టుబడ్డ నాటుసారా,మద్యం ధ్వంసం



**పత్తికొండ, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గ పరిధిలో పట్టుబడ్డ నాటుసారా మరియు కర్నాటక మద్యాన్ని డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసం చేశారు.బుధవారం ఆదోని రోడ్డులోని హంద్రీనీవా కాలువ వద్ద పట్టుబడిన నాటుసారా,కర్నాటక మద్యం,లిక్కర్‌ను పోలీసులు ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.డివిజన్ పరిధిలో ఎవరైనా నాటుసారా,అక్రమ మద్యం రవాణాకు పాల్పడుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని అటువంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ మురళీమోహన్,పత్తికొండ,మద్దికెర పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**పాణ్యం, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** మండలంలోని నెరవాడ సమీపంలోని ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ స్కూల్ నందు హిందీ దివాస్ సందర్భంగా హిందీ ప్రదర్శనశాలను ప్రిన్సిపాల్ మేరీ సలోమీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిందీ భాషపై పట్టు, అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మండల విద్యాధికారి కోటయ్య సందర్శించారు. ప్రదర్శనశాలలో వివిధ రకాల వస్తువులను, చార్టులను తయారు చేసిన విద్యార్థినీలను, అందుకు ప్రోత్సహించిన హిందీ టీచర్ షహారాభానును సన్మానించి అభినందనించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాణ్యం, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు పాఠశాలను సందర్శించి పాఠశాలలో నీరు నిల్వ ఉన్న చోట గ్రామ పంచాయతీ సిబ్బందిచే దోమల నివారణకు పిచికారి చేయించారు. పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెంగ్యూ, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల కో-ఆర్డినేటర బ్రహ్మం, హెల్త్ అసిస్టెంట్ శంకరాచారి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## తుమ్మిగనూరు పాఠశాల హెచ్‌ఎంపై సర్పంచ్ ఫిర్యాదు..

-విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఎంఈవో దృష్టికి..



**తుమ్మిగనూరు(కోసిగి), సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్న పాఠశాల హెచ్ఎం అరుణకుమార్‌పై గ్రామ సర్పంచ్ వారం ఈరన్న, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ కోర్ల రఘులు విద్యాధికారులకు ఫిర్యాదు చేసారు.. తమ గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు సుమారు 90 మంది విద్యార్థులు ఉండగా ఒక మహిళా ఉపాధ్యాయునితో పాటు ఈయన హెచ్ఎంగా ఉంటూ పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని పలుమార్లు హెచ్ఎం దృష్టికి తీసుకెళ్లినా ఈయనలో మార్పు రాలేదని వారు తెలిపారు.. గతంలో కూడా ఎన్నోసార్లు పాఠశాల విధులకు దుమ్మా కొడుతూ తనకు ఇష్టం వచ్చినప్పుడు పాఠశాలకు వస్తు పోతున్నాడని వారు తెలిపారు..దీంతో పిల్లలకు చదువులు రాకపోవడంతో పాటు మహిళా ఉపాధ్యాయురాలు సెలవు పెడితే పాఠశాలను నడిపించేవారు లేరని, ఇక మధ్యాహ్న భోజనం పెట్టేవారు ఉండరని, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టుతున్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలన్నారు..అనంతరం మండల విద్యాధికారి నారాయణకు వినతి పత్రంను అందించారు.. వీరితో పాటు ఎంపీడీవో రాజేంద్ర ప్రసార్‌కు, జిల్లా విద్యాధికారికి కూడా ఈ ఫిర్యాదును పంపినట్లు సర్పంచ్ ఈరన్న, పాఠశాల కమిటీ చైర్మన్ రఘులు తెలిపారు..

## నిర్దేశిత సమయంలోగా నిర్మాణాల్ని పూర్తి చేయండి



**గడివేముల సెప్టెంబర్14 ప్రభాతవార్త :** గ్రామాల్లో నిర్మిస్తున్న సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాల్ని గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీరు భాస్కర్ సూచించారు. ఈ మేరకు ఆయన కొర్రపోలూరులో నిర్మాణాల స్థితిగతుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలిక్ భాషకు పలు సూచనలు చేశారు. సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షలు, ఆర్‌బీకేకు రూ.21 లక్షలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌కు 17 లక్షల 50 వేల రూపాయలు, పాఠశాల అదనపు గదుల కొరకు రూ.24 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీరు పవన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా డెలివరీ స్టేషన్ ప్రారంభం..

**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్,14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మహిళా డెలివరీ స్టేషన్‌ను రాజమండ్రిలో ప్రాంభించగా నిర్వహణలో పూర్తిగా మహిళల భాగస్వామ్యం ఉందని ఆమెజాన్ లాజిస్టిక్స్ ఇండియా డైరెక్టర్ డా.కరుణ శంకర్ పాండే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెజాన్ ఇండియాలో మహిళలకు పని వృద్ధి అవకాశాలు వనరులకు సమాన అవకాశలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు.ఈ డెలివరీ కేంద్రం రాష్ట్రంలో రెండవది సమీప ప్రాంతంలోని వినియోగదారులకు అమెజాన్ ప్యాకేజీలకు అందించేందుకు ఈ కేంద్రం సహకరించనుందని వెల్లడించారు.ఏపిలో మొట్ట మొదటి మహిళా డెలివరీ స్టేషన్ ను పిడుగురాళ్లలో 2021 నవంబర్‌లో ప్రారంభించినట్లు గుర్తు చేశారు.ఉద్యోగ అవకాశాలు ఆరోగ్యం భద్రతకు సంబంధించి అవగాహన కల్పించడం వివిధ ఫీడ్‌బ్యాక్ మెకానిజలను రూపొందించడం ద్వారా మహిళలు పని చేసేందుకు సురక్షితమైన కార్యాలయాన్ని అందించాలన్నా నిబద్ధతకు కట్టుబడి అమెజాన్ పలు చర్యలు ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.అందుకు ప్రత్యేక హెల్పలైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచిందని ఆయన వివరించారు.వినియోగదారులకు డెలివరీ వాగ్దానాలను సజావుగా నెరవేర్చేందుకు వారు కమ్యూనిటీకి సంబంధించిన వారి స్థానిక పరిజ్ఞానాన్ని అమెజాన్ ఇండియా అందించే సాంకేతిక మద్దతును వినియోగించుకోనున్నారు.

## ఆంధ్రతిలక్ గాడిచెర్ల 139వ జయంతి

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** ఆం ధ్రతిలక్ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు అని పలువురు పాఠకులు శ్లాఘించారు.బుధవారం పట్టణంలోని గ్రంథాలయం నందు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు 139 జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ ఆధ్వర ్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు జి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాడు గ్రంథాలయ ఉద్యమ స్పూర్తిని కలిగించారన్నారు.తద్వారా స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేలా ప్రజలను ఉత్తేజితులను గావించారని తెలిపారు.గాడిచెర్ల హరిసర్వోత్తమరావును బాలగంగాధర్ తిలక్‌తోపాటు జైలులో పెట్టాలని అప్పుడు తిలక్ గాడిచెర్లను ఆంధ్ర తిలక్ అని పిలవగా అదే పేరుతో ఈ రోజు గాడిచెర్ల ఆంధ్రతిలక్‌గా కీర్తి గడించారన్నారు.వందేమాతరం అనగానే గుర్తుకు వచ్చే గాడిచెర్లను స్మరించుకోవడం మనందరి బాధ్యతగా తెలియజేశారు.వీరు చేసినసేవలకు గుర్తింపుగా పోతూరి నాగభూషణం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘమునకు సర్వోత్తమ భవనంగా నామకరణం చేశారని తెలిపారు. అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కూడా ఆయన విగ్రహాన్ని గాడిచెర్ల ఫౌండేషన్ అధ్యక్షులైన కుర్రాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని పెట్టారని విశ్రాంత ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి తెలిపారు. పురప్రముఖులతోపాటు గ్రంథాలయ పాఠకులు మరియు బిడిసి కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'ఆకలి పోరుబాట' కార్యక్రమం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'ఆకలి పోరుబాట' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్రిష్ణ, ఖాజా పేర్కొన్నారు. రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ఏవీఎఫ్) ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్రిష్ణ, ఖాజా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నాడు-నేడు కార్యక్రమం కింద హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కాస్మోటిక్ మరియు మెస్ చార్జీలు పెంచాలని హాస్టళ్లకు తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా సన్నబియ్యం సరఫరా చేయాలన్నారు. అలాగే విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ ఇరుకు గదుల్లో నిత్యం నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా లేని హాస్టల్ వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాలుకా నాయకులు వెంకటరాముడు, సాయి, తిమ్మరాజు, జగదీష్, రంగా, విజయ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయంతి వేడుకలు

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** నాటి సమాజములో కొంతమందికైన విజ్ఞానము అందించడానికి గాడిచెర్ల సర్వోత్తమరావు చేసిన కృషి పలితాలే నేటి విజ్ఞానమునకు ధనాగారాలైన గ్రందాలయాలని బిజేపి రాష్ట్రం కౌన్సిల్ సభ్యులు బిజ్జిగాళ్ల లింగన్న అన్నారు. గాడిచెరల సర్వోత్తమరావు జయంతిని పురస్కరించుకుని బుదవారము స్థానిక గ్రందాయలంలో ఉన్న సర్వోమరావు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరము అయన మాట్లాడుతూ నాడు వార్తపత్రిలకు అందరికి అందుబాటులో ఉండేవి కావని దీనితో సర్వోత్తమరావు ఉమ్మడి మద్రాసు రాష్టంలో ఉండగనే ఉద్యమము చేపట్టి గ్రందాలయాలు ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు. లాయరు కుళాయిస్వామి,గ్రందాలయ అదికారి నాగరాజులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ సంగీత అధ్యాపకురాలికి ఘనసన్మానం

**కల్లూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గురుపూజోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ సంగీత అధ్యాపకురాలిగా అవార్డును అందుకున్న శ్రీమతి జ్యోతిర్మయికి ప్రభుత్వ శారద సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక,విద్యార్థి బృందం బుధవారం ఘనంగా సన్మానించారు.స్థానిక ప్రభుత్వ శారద సంగీత నృత్య కళాశాలలో సిద్దాంతం మరియు గాత్ర అధ్యాపకురాలిగా పనిచేయుచున్న శ్రీమతి జ్యోతిర్మయి రాష్ట్రస్థాయిలో ఉత్తమ సంగీత అధ్యాపకురాలిగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణమని,ఆనందాయకమని కళాశాల ప్రిన్సిపాల్ మునీర్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత గాత్ర అధ్యాపకురాలు సరస్వతి పాల్గొని అవార్డు గ్రహీత జ్యోతిర్మయిని జ్ఞాపిక,శాలువ,పూలమాలతో సత్కరించి సన్మానించారు.అనంతరం జ్యోతిర్మయి మాట్లాడుతూ గురువులు సమాజానికి మూలస్తంభాలని,దేశ నిర్మాణంలో వారి పాత్ర వెలకట్టలేమని చెబుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొంటూ విలువలతో కూడిన విద్యను అందిస్తానని సభా ముఖంగా తెలియజేశారు.

## వైయస్అర్‌భీమా పంపిణీ

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** మండల పరిదిలోని సొదరదిన్నె గ్రామంలో వ్యక్తి మృతి చెవందడముతో అతని బార్యకు వైయస్అర్‌ఖ భీమా కింద రూ 10000అందించామని యంపిడిఒ మహమ్మద్‌దౌలా చెప్పారు. గ్రామానికి చెందిన అవుల నరసింహుడు గత అదివారము మృతి చెందాడు. ఇతరు వైయస్అర్ భీమాదారుడు కావడముతో అతని కుటుంబానికి ప్రభుత ్వం అదుకోవడానికి మొదటి విడతగా రూ 10000లను మంజూరు చేయగా అ నగదను బుదవారము మృతుని బార్యా అవుల మేరీమతకు అందించామని చెప్పారు.

## 'బెల్ట్‌షాపుల కేంద్రంగా అబ్దులాపురం..'

– బెల్ట్‌షాపుల నిర్వహకుల గొడవ : ఒకరి బైకు దగ్ధం ..

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని అబ్దులాపురం గ్రామం బెల్ట్‌షాపుల కేంద్రంగా మారిందన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. చుట్టూ 5గ్రామాలకు జంక్షన్‌గా వున్న అబ్దులాపురంలో బెల్ట్‌షాపులు బహిరంగంగా నిర్వహిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. బెల్ట్‌షాపుల నిర్వహణ ఎంత బహిరంగంగా జరుగుతుందంటే, తాజాగా ఇరువురు బెల్ట్‌షాపుల నిర్వహకుల ఆధిపత్య పోరుతో ఒక నిర్వాహకుడికి చెందిన మోటార్‌సైకిల్ మరో బెల్ట్‌షాప్ నిర్వాహకుడు కాల్చివేశాడు. అందరూ చూస్తుండగానే మోటార్‌సైకిల్ కాల్చి వేయడం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారి ంది. బెల్ట్‌షాపుల నిర్వహణపై పోలీసులకు తెలిసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇటీవల నాటుసారా కాస్త తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్న పేద కుటుంబాలకు బెల్ట్‌షాపుల బెడద తీవ్రతరంగా మారిందని మహిళలు వాపోతున్నారు. అబ్దులాపురం గ్రామ పరిసర గ్రామాల ప్రజలు మద్యం బాటిళ్ల కావాలంటే అంకిరెడ్డిపల్లె బ్రాందీషాపుకు రావాల్సి వుంటుంది. అది కూడా బ్రాందిషాపులు ప్రభుత్వం నిర్వహిస్తుండడం వలన నిర్ణీత సమయంలోనే కొనుగోళు చేయాల్సి వుంటుంది. దీంతో దూర గ్రామాలకు వెళ్లలేక కొందరు మద్యం ప్రియులు మందుకు దూరంగా వుండే అవకాశం వుంది. అయితే బెల్ట్ షాపుల నిర్వహణతో ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు దొరుకుతుండడంతో వచ్చిన కూలీ సొమ్మును మద్యం బెల్ట్‌షాపుల్లో అధిక ధరకు విక్రయించే మద్యం బాటిళ్లకు తగలేస్తున్నారని గ్రామీణ మహిళలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పండ్ల తోటల పెంపకం త్వరగా పూర్తిచేయాలి

– ఎపిడి వెంకటచలపతి

**పగిడ్యాల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో పండ్లతోటల పెంపకం త్వరగా పూర్తిచేయాలనీ ఎపిడి వెంకటచలపతి సిబ్బందిని ఆదేశించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశభవనంలో బుధవారం జాతీయ ఉపాధిహామీపథకంపై సమీక్షా సమావేశం ఎపిఓ ఖాశింజరిగింది. ఈసందర్భంగా ఎపిడి మాట్లాడుతూ ఈనెల 25వతేదీలోపు మండలంలో పండ్లతోటల పెంపకం పూర్తిచేయవలసిన బాధ్యత సిబ్బందిపై ఎంతైనావుందన్నారు. ఉపాధిపథకం కింద జగనన్న కాలనీలలో ఇండ్లనిర్మాణాలకు సంబంధించి ఇంటి నిర్మాణం పూర్తిఅయ్యేవరకు 90 పనిదినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఈసీ అశోక్, ఎపిఒలు మద్దిలేటి, టిఏలు స్వాములు, కంప్యూటర్ అపరేటర్లు పాల్గొన్నారు.

## మాధవరంలో పారిశద్య పనులు

– పరిశీలించిన సర్పంచ్ ఇందిరమ్మ

**మాధవరం(మంత్రాలయం), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో చేపట్టిన పారిశధ్య పనులను గ్రామ సర్పంచ్ ఇందిరమ్మబుధవారం పరిశీలించారు.గ్రామంలోని డ్రైనేజీ కాల్వలలో తీసిన పూడికను పూర్తిగా గ్రామం బయట పారవేయాలని అదికారులకు తెలిపారు.గ్రామంలో మూడు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో అధికారులు అప్రమత్తమై గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టారు.గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు.పరిసరాలను తప్పకుండా పరిశభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.వీరివెంట పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్,హరినాథ్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ కుమార్,బొజ్జప్ప వాలంటీర్లు భీమేష్,రమేష్ తదితరులు ఉన్నారు.

## వీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్14, ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జునస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదివేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి ఆఘోరవీరభ్రద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్14, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబదుతున్నాయి.కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## గ్రంధాలయ ఆవరణంలో గాడిచర్ల విగ్రహా ఆవిష్కరణ

**వెలుగోడు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెలుగోడు శాఖ గ్రంథాలయం నందు ఆంధ్ర తిలక్ గాడిచర్ల హారిసర్వోత్తమరావు 139వ జయంత్రి సందర్భంగా బుధవారం విగ్రహా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, సంపాదకులుగా పనిచేసిన గాడిచర్లకు స్థానిక పాత్రికేయుల బృందం ఘనంగా నివాళీలు అర్పించారు. కార్యక్రమంలో గాడిచర్ల కమిటీ సభ్యులు జాతీయ బి.సి.సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, సుగాలి హక్కుల పోరాట సమితి ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు గిరిజన నాయక్, టైమ్స్‌పత్రిక సంపాదకులు లాలు నాయక్, విలేకర్లు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది బాలకార్మికులను పట్టుకున్న అధికార బృందం

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతే ్యక తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా బాల సంరక్షణ అధికారి శారదా తెలిపారు. బుధవారం పట్టణంలోని బొమ్మలసత్రం, శ్రీనివాససెంటర్, నూనెపల్లె, సంజీవనగర్ వంటి ప్రాంతాల్లో పలు హోటళ్లను మోటర్‌బైక్ మెకానిక్‌ల వద్ద తనిఖీలు నిర్వహించారు. బాలకార్మికులను పనిలోపెట్టుకుంటే జైలుశిక్షతో పాటు జరిమాన కూడ విదించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణంలోని పలు సెంటర్లలో తనిఖీలు చేసి 8మంది బాలకార్మికులను పట్టుకొని వారిని సంబంధిత హాస్టళ్ళలో చేర్పించారు. బడికిరాని పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం ప్రతే ్యక కేంద్రాలను ఏర్పాటు చేసిందని అందులో ఎన్‌సిఎల్‌పి సంస్థ ఒకటని తెలిపారు. 14 సంవత ్సరాలలోపు బాలబాలికలు పాఠశాలలో ఉండాలి కానీ, బడి బయట ఉంటే వారిని బాలకార్మికులుగా గుర్తిస్తామన్నారు. వీరిని పనిలోపెట్టుకుంటే ప్రభుత్వం శిక్షిస్తుందని దుకాణదారుల యజమానులకు హెచ్చరించారు. పిఓ పద్మా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సలీం, వన్‌టౌన్ పోలీసులు, సహేర్, సుధీర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల అడిట్‌పై శిక్షణ

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** స్వయం సహాయ సంఘాలు ఏర్పడి నుంచి మార్చి 31 2022 వరకు సంఘాల యొక్క లావాదేవిలను క్షుణ్ణంగా పరిశీలించడానికి స్వయం సహాయక సంఘాల కమ్యూనిటి నుంచి సిఆర్‌పిలను గుర్తించి వారికి మూడు రోజుల పాటు శిక్షణాకార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులోని స్త్రీశక్తి భవన్‌లో బండిఆత్మకూరు, మహానంది మండలాలకు సంబంధించి సిఆర్‌పిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లీగల్ కంప్లేట్స్ సిసి రవికుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ఏర్పడినప్పటి నుంచి సంఘంలో జరిగిన రుణాలు ఇవ్వడం, రికవరీలు ఏమేరకు చేశారు. ఎంతకట్టాల్సి ఉంది సంఘాల యొక్క రిజిస్టర్‌లు బుక్‌కీపర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాలపై సిఆర్‌పిలకు అడిట్‌పై శిక్షణాకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎం రాజశేఖర్‌రెడ్డి, సిసిలు వెంకటసుబ్బయ్య, సువర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి అసెంబ్లీ ముట్టడి

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేయాలంటూ ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామంటూ హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. యువతను మభ్యపెట్టి నిరుద్యోగ ఓట్లు దండుకొని జాబ్‌లెస్ క్యాలెండర్‌ను విడుదల చేసి నిరుదో ్యగుల ఆశలను వమ్ముచేస్తు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునేవిధంగా చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధికారి ప్రతినిధి తేజ, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య, ప్రధాన కార్యదర్శి బల్లేకల్లు సూర్య, నియోజకవర్గ కార్యదర్శి రవి, మండల కార్యదర్శి వెంకటేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నగరంలోని బి క్యాంపులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్, సహాయ కార్యదర్శి జి మునిస్వామిలు డిమాండ్ చేశారు. బుధవారం ఎఐఎస్ఎఫ్ అధ్వర ్యంలో డివిఇఒ జాకీర్‌పాషాకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నగరంలోని బి క్యాంపు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలుచేస్తు అక్రమాలకు పాల్పడుతున్నారని పబ్లిక్ పరీక్షల్లో హాజరుశాతం తక్కువగా చూపి ఇష్టానుసారంగా వేలక వేల రూపాయలు వసూలు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలకు సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, శ్రీను, ఆశోక్, కళాశాల నాయకులు విజయ్ ప్రశాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత దరఖాస్తులను విచారణ చేసిన యంపిడిఓ



**కోవెలకుంట్ల,సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** రాష్ట్రం ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా అందిస్తున్న చేయూత పథకాన్ని మంజూరు చేసింది. వాటిని దరఖాస్తులను యంపిడిఓ మహమ్మద్ దౌలా విచారణ చేపట్టారు. రాష్ట్రం ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా 45 సంవత్సరలు నిండిన ఎస్సి, యస్‌టి, బిసి,మైనార్టి మహిళలకు జగన్న చేయూత పథకాన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సథకము కింద ఏడాదికి రూ 18750 రూపాయలు అందిస్తుంది,ఇందులో భాగంగా గత రెండు సార్లు ఈ పథకము కింద మహిళలకు పథకము వర్థింప చేశారు.అయితే నూతంగా దరఖాస్తులు చేసుకోవాలని అదేశాలు జారీ చేయడము చాలా మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. వాటిని బుదవారము యంపిడిఓ మహమ్మద్ దౌలా అయా మహిళల ఇళ్ల వద్దకు వెల్లి విచారణ చేపట్టారు.

## పాసు పుస్తకాలు ఇవ్వాలి



**పాణ్యం, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** మండలంలోని పిన్నాపురం గ్రామ రైతులు అనుభవిస్తున్న భంజరు భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో ధర్నా నిర్వహించి తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు అనుభవంలో ఉన్న భూమిని ఏళ్ల తరబడి సాగు చేస్తున్నా వాటికి పాసు పుస్తకాలు లేకున్నా రైతులకు వచ్చే అన్ని రకాల సబ్సిడీలు మరియు రైతు భరోసా కేంద్రంలో పంట నష్టపరిహారం తదితర వాటిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. కావునా రైతుల కష్టాన్ని గమనించి వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని, తమ పొలాలను ఆన్‌లైన్‌లో ఎక్కించి న్యాయం చేయాలన్నారు. భూములు లేని పేదలు గ్రామంలో పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి సరైన పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం సంయుక్త కార్యదర్శి రామచంద్రుడు, సద్దాంహుసేన్, సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విదనాలపై ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**ఎమ్మిగనూరు.సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యతిరేక విదనాలపై ప్రజలు ముందుకు వచ్చి వారిని నిలదీయాలని జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డిలు అన్నారు. ముందుగా టీడీపి జెండా ఆవిష్కరణ చేసి పార్టీ వ్యవస్థాపకులు కీశే నందమూరి తారక రామారావు, కీశే బివి మోహన్ రెడ్డిల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిర్పించారు. టీడీపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని కుర్ని కాళ్యాణ మండపంలో విస్తుత స్థాయి సమావేశాని ఏర్పటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిదులుగా జిల్లా టీడీపి పరిశీలకులుగా మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి, జిలా ్ల అధ్యక్షులు సోమిశేట్టి వెంకటేశ్వర్లు, రామాంజినమ్మలు పాల్గోన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు ముందుగా సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అలగే బాదుడే బాదుడు కార్యక్రమంలో రాష్ట్రంలో ప్రజలు నుండి విశేష స్పందన్న వస్తుందని ప్రభుత్వ వ్యతిరేకతపై ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలని వారు కోరారు. క్లస్టర్, యునిట్, బూత్, సెక్షన్ కమిటీల ఏర్పటు, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ కార్యక్రమాల నిర్వహణలను నిరతరం టిడిపి సభ్యులు గమనించాలన్నారు. వైసీపి నాయకులు అవినీతి అక్రమాలను వెలకతీసి వారిని నిలదీయాలని తెలిపారు. రాబోయే రోజులల్లో టీడీపి అఖ ండ మోజార్టితో రాష్ట్రంలో అధికారం చేతపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు బివి

## విద్యార్థులు భవిష్యత్‌తో ఆడుకుంటున్న యాజమాన్యం



భాష్యం స్కూల్ పక్కనే నిలిచిన వర్షపునీరు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలోనూ, పాఠశాల కాంపౌండ్ వద్ద పరిశుభ్రత పాటించి, విద్యార్థుల సంరక్షణకు కృషి చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు సూచించారు. ఈ మేరకు ఆదోని పట్టణంలోని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు ఆదోని పటట్టణంలో ఉన్న భాష్యం స్కూల్‌ను సందర్శించారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు మాట్లాడుతూ భాష్యం స్కూల్ రెండో బ్రాంచి ఆవరణలో పిల్లలు పోవడానికి కూడా దారి లేకుండా స్కూల్ ఏర్పాటు చేశారన్నారు. ఆ స్కూల్‌కి పోవడానికి సరైన దారి కూడా లేదన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో ఉన్న స్కూళ్లలో ఏకైక స్కూలు ఆదోని భాష్యం స్కూల్ మాత్రమే అని చెప్పారు. స్కూల్‌కు ప్రధాన రహదారి కూడా సరిగా లేకపోవడం ఏమిటని చెప్పారు. వర్షాలు వస్తే వంకలు వాగులు మించిపోవడమే గాక వర్షం తగ్గి 15 రోజులు అయితే కూడా ఇప్పటికీ కూడా అక్కడ ఒక వాగు మాదిరిగా ఉందని చెప్పారు. అక్కడ పరిస్థితి నీరు బ్లాక్ అయిపోయి పాచిపట్టిన పరిస్థితికి తలపిస్తూ వాగుగా మారిందన్నారు. ఇప్పటికైనా భాష్యం పాఠశాలలో కనీస మౌలిక వసతులను యాజమాన్యం కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోరాదన్నారు.

## ప్రశాంతంగా డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు

**అవుకు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎస్ఎంఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి.ఈ సందర్బంగా ఎస్ఎంఆర్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు నగనూరి కొండయ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు.ఇందు కోసం కళాశా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని కొండయ్య తెలియజేశారు.డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం సెకండ్ సెమిస్టర్ కంప్యూటర్ ప్రయోగ పరీక్షలు మరియు ఫిజిక్స్ ప్రయోగ పరీక్షలు నిర్వహించామని ఆయన తెలియజేశారు.ఈ ప్రయోగ పరీక్షలకు కంప్యూటర్ ఎగ్జామినర్‌గా సుధాకర్ మరియు ఫిజిక్స్ ఎగ్జామినర్‌గా బాలన్నలను నియమించారని కొండయ్య తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల బుక్‌లెట్లను పరిశీలిస్తున్న ఫిజిక్స్ ఎగ్జామినర్ బాలన్న

## ఆసుపత్రిలో మధ్య దలరులను నమ్మకండి....!

**కర్నూలు క్రైమ్,సెప్టెంబర్,14,ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కొందరు అనుమానిత వక్త్యులు ఓపి మరియు ఆసుపత్రి ఆవరణంలో తిరుగుతూ సిటీ స్కాన్ ఎంఆర్ఐ ఎక్స రే మరియు ఇన్వెస్టిగేషన్స్‌ల పేరుతో పేషెంట్లను నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన మేరకు 3వ పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెడ్ డా.నరేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా వీరపల్లి గ్రామానికి చెందిన బోయ పెద్దయ్య అనే పేషెంట్ దగ్గర స్కాసింగ్_మని జోసెఫ్ మరియు లక్ష్మన్న అనే ఇద్దరు వ్యక్తులు పేషెంట్ల నుండి 200 రూపాచలు డబ్బుల వసూలు చేస్తూ ఆసుపత్రి సెక్యూటి సిబ్బంది దొరికారు.ఆసుపత్రి సెక్యూటి సిబ్బంది ద్వారా వాళ్లపై పోలీస్ కంప్లైంట్ ఇచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది మరియు బయటి వ్యక్తులు గాని ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వాళ్ళపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకుమరియు పేషెంట్లకు ఎవ్వరు కూడా దలార్లను నమ్మకండి అని ఆసుపత్రి సూపరిండెంట్ తెలియజేశారు.ఆసుపత్రిలోని ఇలాంటి సంఘటనలు ఎక్కడైన మళ్ళీ పునరావృతం అయితే సిఎస్ఆర్ఎంఓ /ఆర్ ఎంఓ లేదా సెక్యూరిటీ సూపర్వైజర్లు సమాచారం ఇవ్వండి...

## శ్రీగిరిలో ఉధ్యానవనాలు పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్14,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలోని పలు ప్రాంతాల్లో గల ఉధ్యానవనాలను శ్రీశైలం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న బుదువారంనాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈక్రమ లోనే పాతళగంగ మార్గములో,దేవస్థాన టోల్‌గేట్,సిబ్బంది వసతిగృహలవద్ద,ఆలయ పుష్కరిణికి సమీపంలో తదితర ప్రాంతాల్లో గల వనాలను సంబందిత అధికారులతో కలసి ఈఓ పరిశీలించి ఉధ్యానవనాల అభివృద్ధికి పలు ఆదేశాలు జారిచేసారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాదికారి లవన్న మాట్లడుతూ రాబోవు కార్తిక మాసంలోగా క్షేత్రపరిదిలోని ఉధ్యానవనాలన్నింటిని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ మరియు ఉధ్యానవన అదికారులను ఆదేశించారు.అదే విధంగా కార్తికమాసంలో అదిక సంఖ్యాలో భక్తులు క్షేత్రాన్ని సందర్శిస్తారని చెబుతూ భక్తులు సేద తీరేందుకు అనువుగా క్షేత్రపరిదిలోని అన్ని ఉధ్యానవనాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.కాగా ప్రతి ఉధ్యానవనంలో కూడా మరిన్ని సుందరీకరణ మొక్కలను నాటడంతో పాటు అనువైన కొన్ని పూలమొక్కలను కూడా నాటాలని ఆదేశించారు.అదే విధంగా క్షేత్రంలోని వలయదారుల్లో పూలమొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని పేర్కన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ వి.రామకృష్ణ,డిఈఈ నరసింహరెడ్డి,హార్టికల్చరిస్ట్ ఎస్.లోకేష్,సహయ ఇంజనీర్లు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి

**నందవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్తః** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి వైసీపీ ప్రభుత్వం కృషిచేస్తుందని ఇభారపురం సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలం పరిధిలోని ఇభారపురం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న నాడు నేడు పథకం పనులకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు పూజ చేశామన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. మన బడి నాడు నేడు పనులు విద్యాధికారుల సహకారంతో పనులు వేగవంతంగా పూర్తిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి సుదర్శన్‌రెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, పెద్దరాజప్ప, డీలర్ రాముడు తదితర గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వైద్యపరీక్షలు

**చిలకలడోణ(మంత్రాలయం),సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు మండల వైద్యాధికారులు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.విద్యార్థినులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ రకాల పరీక్షలు చేశారు.సిహెచ్ఓ వెంకటలక్ష్మి,పిహెచ్ఎన్ రాణిల ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి విధ్యార్థినీలకు తగు జాగ్రత్తలు తెలియజేశారు.వరా ్షకాలం కావడంతో వాతావరణ ప్రభావం వలన విద్యార్థినులు సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులకు గురయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థినులకు పౌష్టికాహారాన్ని అందించాలని వైద్య సిబ్బంది కెజిబివి సిబ్బందికి తెలిపారు.సుమారు 200 మంది విద్యార్థినులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధికారులువెల్లడించారు.విద్యార్థినుల్లో ఎవరికీ అనారోగ్యం లేదని పేర్కొన్నారు.విద్యార్థినులు తగు జాగ్రత్తలు తీసుకొని అనారోగ్యానికి గురికాకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంతి,సిబ్బంది మనోహరమ్మ,అనసూయ,భాగ్యలక్ష్మి,రామకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు గ్రూపులను బలోపేతము చేయండి : రిసోర్సుపర్సన్

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** మహిళలను అర్థికంగా ముందుకు నడిపిస్తున్న పొదుపు గ్రూపులను బలోపేతము చేయాలని మండలరిసోర్సు పర్సన్ నరసయ్య చెప్పారు. పొదుపు గ్రూపుల పనితీరు ఏ నెల అ నెల చెక్ చేయడానికి ప్రత్యేకంగా సిఆర్‌పిలను ఏర్పాటు చేసి గ్రూపులకు సంబంధించిన రికార్డులను తని చేసి అడిట్ చేయాడానికి సిఆర్‌పిలను ఎంపిక చేశారు. అందులో బాగంగా ఎంపికైన వారికి బుదవారము స్థానిక వెలుగు అఫీసులో మూడు రోజుల పాటు శిక్షణ ఏర్పాటు చేశారు. వీరికి మండల రీసోర్సు పర్సన్ నరసయ్య శిక్షణ ఇస్తున్నారు. ఈసందర్బముగా వారిని ఉద్దేశించి నరసయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాలను మరింత బలోపేతము చేయాలని చెప్పారు. గ్రూపులకు సంబందించిన లెక ్కలను సరి చేయాలని వాటి రికార్డులను సరి చేసి అడిట్ చేయాలని చెప్పారు.ఈకార్యక్రమంలో దొర్నిపాడు, సంజామల, కోవెలకుంట్ల మండలాలకు సంబందించిన సిఆర్‌పిలు పాల్గొనా ్నరు.

## 'గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

**చింతలాయపల్లె(కొలిమిగుండ్ల), సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో శ్రీ కాశిరెడ్డి నాయన గోసంరక్షణ శాల వారి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.అనంపురం కిమ్స్ - సబేరా ఆసెపత్రి వారి ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం చింతలాయపల్లెకు చేరుకొని రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ప్రజలు గుండె పరిక్షలను చేయించుకున్నారు. సుమారు 100మందికి పైగా రోగులకు చికిత్సలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి వైద్య శిబిరానికి కావాల్సి న ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## పంచాయతీ స్థలాలు కబ్జా చేస్తే చర్యలు..

**కోసిగి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉంటున్న పంచాయతీ స్థలాలలను ఎవరైన కబ్జా చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, కార్యదర్శి సత్యన్నలు అన్నారు..బుధవారం గ్రామ పరిధిలోని భూగేని చెరువు సమీపంలో లేఅవుట్ కోసం అక్రమంగా నిర్మించిన గేటును ప్రోక్లైనర్‌తో తొలగించారు.. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన సర్వే నెం 196ఏ లోని భూగేని చెరువుకు సంబందించి 16 ఎకరాల పంచాయతీ భూమి ఉందని, దీనిని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయ న్నారు..అలాగే దీనికి సంబందించి పక్కనే ఉంటున్న పొలం సర్వే నంబర్లు 186,188,189లు గల భూ యజమాని పంచాయతీ స్థలంను సుమారు 50 సెంట్లు మేర కబ్జా చేయడం జరిగిందని, అంతేకాక తాను అనుమతులు లేకుండా వేసిన ప్లాట్లకు సంబందించి పంచాయతీ స్థలంలో గేటును నిర్మించుకోవడం జరిగిందన్నారు..అయితే దీనిని సర్వే ద్వారా కొలతలు పెట్టి అక్రమంగా తీసుకున్న స్థలంను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు, అలాగే అక్రమంగా పంచాయతీ డ్రైనేజీపై ఏర్పాటు చేసుకున్న గేటు ప్రహరిని కూడా కూల్చడం జరిగిందని తెలిపారు..ముఖ్యంగా పంచాయతీ అనుమతులు తీసుకోకుండా ప్లాట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నించిగా దానిని అడ్డుకుని నిలుపుదల చేయడం జరిగిందని సర్పంచ్ అయ్యమ్మ, కార్యదర్శి సత్యన్నలు తెలిపారు.. గ్రామంలో సంచాయతీ స్థలాలను ఎవరైన కబ్జా చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు..



## శుభ్రతా సామాగ్రి పంపిణీ

**గడివేముల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు పరిశుభ్రతకూ సమప్రాధాన్యమిస్తున్నట్లు విద్యాధికారి రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర భ్ంగా పాఠశాలల్లోని మరుగుదొడ్ల శుభ్రతకు వినియోగించే సామాగ్రిని పంపిణీ వనరుల కేంద్రం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఆర్1, ఆర్5, ఆర్6 పేర్లతో ఉన్న వీటిని వినియోగించే విధానాన్ని గ్రహీతలకు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కృషిచేయాలి - ఎంపిడిఓ రమణ



**పగిడ్యాల, సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** మండల స్థాయి అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కృషిచేయాలనీ ఎంపిడిఓ బివి. రమణ అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశభవనంలో బుధవారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిడిఓ బి వి.రమణ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభములో జెడ్పీటిసి పుల్యాల దివ్య కుమారుడు హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ చదువుతున్న పుల్యాల చరణ్‌రెడ్డి అకస్మికంగా మృతి చెందడం పట్ల సభ్యులు విచారం వ్యక్తం చేశారు. మృతికి రెండు నిముషాలు మౌనం పాటించిన అనంతరం సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఉన్నత అశయంతో గ్రామ సచివాలయం వ్యవస్థను రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సచివాల సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే ప్రభుత్వ అశయం నెరవేరడంతోపాటు ప్రభుతా ్వనికి మంచి పేరువస్తుందన్నారు. అదేవిధంగా సిబ్బందికి ప్రజల్లో గౌరవం లభిస్తుందన్నారు. సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయవలసివుందన్నారు. సిబ్బంది ఓడి కింద పోతున్నారనీ సంబంధిత శాఖలకు చెందిన మండల అధికారులు దృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. ఎంఇఓ సుభాన్ మాట్లాడుతూ నాడు - నేడు మొదటి విడత రూ. 3కోట్లతో పాఠశాలరూపురేఖలను మార్చివేయడం జరిగిందన్నారు. రెండవ విడత నాడు - నేడు కింద రూ. 6.85కోట్లతో పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి కార్పొరేట్‌పాఠశాలకన్నా దీటుగా తయారు చేయడం జరుగుతుందనీ ఎంఇఓ సుభాన్ అన్నారు. మండల కో-అప్షన్ సభ్యులు అస్లాంభాష మాట్లడుతూ పడమర ప్రాతకోటలోని మైనార్టీ కాలనీలో వర్షం పడితే రోడ్డుపై వర్షంనీరు నిల్వం వుండటంవల్ల కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారనీ సమస్యను పరిష్కరించాలనీ కోరినా పట్టించుకోలేదనీ ప్రశ్నించారు. స్పందించిన ఈఓఆర్‌డి పుల్లయ్య మాట్లడుతూ సమస్యను పరిశీలించడం జరిగిందనీ, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఎక్కడైనా సిసిరోడ్డువేస్తున్న నేపథ ్యంలో ఎస్టిమేషన్ వేసేటప్పుడు డ్రైనేజీకాలువలు ఏర్పాటు చేస్తే రోడ్లపై వర్షం నీరు నిల్వవుండే అవకాశంవుండదనీ ఈఓఆర్‌డి పుల్లయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, తహశీల్దార్ భారతి, ఎంఇఓ సుభాన్, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డి పుల్లయ్య, ట్రాన్స్‌కో ఎఇ క్రాంతి కుమార్, ఎఓ జ్యోతికుమార్, ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ ఖాజాహుసేన్, నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, పాతముచ్చుమర్రి సర్పంచ్ అంజనేయులు, ప్రాతకోట సర్పంచ్ పిట్టల శేషమ్మ, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అదికారులతో సమన్వయంతో కలిసి పనిచేయ్యాలి

**క్రిష్ణగిరి,సెపె ్టంబర్14,ప్రభాతవార్త :** అన్నిశాఖల అదికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించా లని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి,జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి అన్నారుబుధవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యలయం నందు సర్పంచులు,యం.పి టి.సిలు అన్నిశాఖల అదికారులతో మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అదికారులు గ్రామాల్లో పనులు జరిగేటప్పుడు సమన్వంతో కలిసి పనిచేయాలని సూచించారు.ఇండ్ల నిర్మాణంలో హౌసింగు అదికారులు,వెలుగు అదికారులలు చెప్పే లెక్కలకు పొంతన కుదురలేదన్నారు.వెలుగు నుంచి ప్రతి లబ్దిదారుడి 35వేల రూపాయలు 135 మంది సభ్యులను ఇచ్చామన్నారు.దీని జాబితాను ఇవ్వమంటే అదికారుల వద్ద సమాధానం లేదన్నారు.దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని యం.పి.డి.ఓ మోహన్ కుమార్ వెలుగు ఏ.పి.ఓ దాసన్నకు సూచించారు.అనంతరం వ్యవసాయ ఏ.ఇ.ఓ రాజేశు మాట్లాడు తూ వ్యవసాయ రంగంలో నూతనంగా వచ్చిన మార్పుల్లో భాగంగా డ్రోన్‌కెమెరాలతో స్ప్రేర్ చేసే విదానం వచ్చిందన్నారు.వీటికి ప్రభుత్వం 40శాతం సబ్సిడి ఇస్తుందన్నారు.బ్యాంకులు 50శాతం రుణం ఇస్తాయన్నారు.లబ్దిదారుడు 10శాతం పెట్టుకోవాలన్నారు.దీని వలన పంట ల్లో చీడపీడల బాధ లేకుండా అధిక దిగుబడులు సాదించవచ్చునన్నారు.విద్యుత్ ఏ.ఇ మదిలేటి మాట్లాడుతూ 2020 అప్లయ్ చేసుకున్న ట్రాన్స్ ఫారములువచ్చాయన్నారు.సర్పంచులు నిరసన:14,15 ఫైనాన్స్ నిధులను విడుదల చేయాలని చిట్యాల సర్పంచు రాజు,బి.బొంతిరాళ్ల సర్పంచు రవిమోహన్,ఎరుకలచెర్వు సర్పంచు ప్రవీణ్,ఆలంకొండ సర్పంచు సహానా,కంభాలపాడు సర్పంచు మారెక్క,క్రిష్ణగిరి సర్పంచు వరలక్ష్మి నిరసన తెలియ జేశారు.ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలని నిరసన తెలియజేశారు.గ్రామాల్లో త్రాగునీరు,కాలువలను శుభ్రపరుచడానికి కూడ నిధులు లేవన్నారు.క్రింద కూర్చోని నిరసన తెలియజేస్తుంటే పోలీసులు వచ్చి వారిని బయటికి పంపివేసి సమావేశం జరిపించారు.అనంతరం అన్నిశాఖల అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జరిగిన సమస్యలను ఉన్నాతాదికారులకు అందజేస్తామని యం.పి.డి.ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి,పంచాయితిరాజ్ ఏ.ఇ అబ్దుల్ వహీద్,యం.ఇ.ఓ విజయభాస్కర్,ఉపా ధి ఏ.పి.ఓ అబ్దుల్ షుకూర్,మరియు అన్ని శాఖల అదికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికైన బీజేపీ అధ్యక్షులకు సన్మానం

**ఆదోనిటౌన్, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులుగా మహదేవ్, సిద్ధప్పలు ఎన్నికైనందుకు ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, బీజేపీ జిల్లా కార్య దర్శి నాగరాజుగౌడ్ తదితరులు వారికి శాలువాలు వేసి పూలమాలతో సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా అందరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. నూతనంగా ఎన్నికైన వారు గ్రామ, వార్డు స్థాయిలో అందరినీ కలుపుకుని ముందుకెళ్లా లన్నారు. నాయకులుఉరుకుందగౌడ్, రవికుమార్, బాలాజీ, సంజయ్, దీపక్, ముఖేష్ పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురేస్తాం

### బిజెపి మైనార్టీ మోర్చ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం

**కర్నూలు జిల్లా పరిషత్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి మైనార్టీ మోర్చ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం పేర్కొన్నారు. బుధవారం బిజెపి కర్నూలు జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిజెపి హిందూ మతతత్వ పార్టీ కాదని,అన్ని మతాలను సమానంగా చూస్తుందని, బిజెపి విధానాలను నచ్చి పార్టీని బలపరుస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే మంచి స్పందన ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. దేశంలో మళ్లీ నరేంద్రమోడీ ప్రధాని అవుతారని పేర్కొన్నారు. ఎపిలో వైసిపి దుర్మార్గమైన పాలన, విధానాలతోసాగిస్తున్నారని, ప్రజలు విసిగిపోతున్నారని తెలిపారు. అన్ని మతాలు ప్రజలందరిని కొసిలి బిజెపిని గెలిపించుకోవాలనే ఉద్దేశంతో మైనార్టీ మోర్చగా ప్రజల వద్దకువెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. పేదలకిచ్చే సబ్సిడీ బియ్యంలో కూడా 90 శాతం వాటా కేంద్ర ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పిఎం ఫోటో పెట్టకపోవడందారుణమన్నారు. వైసిపి ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తుందని ఆరోపించారు. పేద మైనార్టీ విద్యార్థుల కోసం చదువుకునేందుకు అనేక అవకాశాలుకల్పిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీలను సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో అవినీతి వైసిపి, టిడిపిలకు పతనం తప్పదని తెలిపారు. ఇక కేంద్రంలో అవినీతి పార్టీగా ముద్రపడిన కా ంగ్రెస్ ఎన్ని పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలోలేరన్నారు. సమావేశంలో మైనార్టీ మోర్చ జిల్లా కార్యదరి ్శ హవిలాన్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు అన్వర్‌బాష, నాయకులు మౌలాలి, యూసుఫ్‌ఖాన్, ఆరిఫ్‌ఖాన్, సలీంబాష తదితరులు పాల్గొన్నారు.

## 24న నంద్యాలలో జరిగే సభను జయప్రదం చేయాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** ఈ నెల 24న నంద్యాలలో జరిగే భహిరంగ సభను జయప్రదం చేయాలని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం.నాగేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక పటేల్ సెంటర్‌లో 24న సి.పి.యం.పార్టీ ఆధ్వర్యంలో దేశ రక్షణ భేరి ప్రచార జాతను నందికొట్కూరు కమిటీ ఆధ్వర్యంలో 14 నుండి 17 వరకు నందికొట్కూరు,పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు మండలాలలో ప్రచార జాతను వారు ప్రారంభించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు బిజెపి ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకునేందుకు 14 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా సిపియం పార్టీ ఆధ్వర్యంలో దేశ రక్షణ ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్నికల ముందు నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉఉద్యోగాలు ఇస్తామని, ధరలను వంద రోజులలో అదుపులో పెడతామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించడం, ఉద్యోగులకు, కార్మికులకు భద్రత లేకుండ చేయడం జరుగుతుందని, మోడీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు, వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలు అకాశాన్ని అంటాయని వీటన్నింటిని ప్రజల దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రచార జాత నిర్వహించి 24న సభ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పి.పక్కీర్‌సాహెబ్,రజిత, బెస్తరాజు, రజిత, రైతు సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు, గోపాలక్రిష్ణ, గోపాలు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ పితామహుడి జయంతి వేడుకలు

**పాణ్యం, సెప్టెంబర్14, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 139వ జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారిణి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంథాలయ అధికారి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈరోజు గ్రంథాలయ వ్యవస్థ రూపకల్పనకు గాడిచర్ల హరిసర్వోత్తమరావు కృషి ఫలితంగానే సాధ్యమయ్యిందన్నారు. ప్రతి పాఠకుడు ఆయన ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై విఆర్ ఎత్తివేయాలని రాస్తారోకో

**దేవనకొండ సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** దేవనకొండ మండలంలో నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఏపీ.శ్రీనివాసులు పాలన సౌలభ్యంలో క్రమశిక్షణా చర్యల్లో,విధుల్లో నిర్లక్ష్యం వహించారని భాగంగా జిల్లా ఉన్నతాధికారులు జారీచేసిన విఆర్ ఉత్తర్వులను ఎత్తివేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద పత్తికొండ -కర్నూలు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్,నాయకులు ఉచ్చిరప్ప,సిపిఎం జిల్లా నాయకులు వీర శేఖర్,సిపిఐ మండల కార్యదర్శి నరసరావు లోక్‌సత్తా నాయకులు రాందాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో నీతి నిజాయితీతో పనిచేస్తూ అక్రమ మద్యం,మాట్కా,గుట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ఎంతో కృషి చేశాడు అని అన్నారు.విధుల్లో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన ఎస్ఐ విధుల్లో నిర్లక్ష్యం వహించారని విఆర్‌కు పంపడం పోలీసు ఉన్నతాధికారులకు తగదన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడి గింజల రంగన్న, మాలిక్‌భాష,మల్లయ్య,మల్లికార్జునగౌడ్,ఆకుల వీరేష్,వెంకటస్వామి గౌడ్,రాజశేఖర్‌గౌడ్,రాజాసాబ్,మస్తాన్,బండ్లయ్య, రవి,వెలమకూరు సర్పంచ్ భాస్కర్,సిపిఎం నాయకులు యూసుప్‌భాష, బిజెపి నాయకులు రవికుమార్,సోమన్న లోక్‌సత్తా ఎమ్మార్‌ఏస్ నాయకులు శేఖర్,సంజప్ప పాల్గొన్నారు.

## ప్రత్తిపంటలో పొగాకు స్ట్రీక్‌వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఓ

**వెల్దుర్తి,సెప్టెంబర్14,ప్రభాతవార్త :** ప్రత్తిపంటలో పొగాకు స్ట్రీక్ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బ ర్‌బాష తెలిపారు.మండలంలోని చెరుకులపాడు,వెల్దుర్తి,సూదేపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన ప్రత్తిపంటను బుధవారం ఏఓ ఆర్‌బికె సిబ్బంది,రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో ఏఓ మాట్లాడుతూ ప్రత్తిపంటలో ఈ వైరస్‌తో పాటు గులాబీరంగు పురుగు ఆశించడం జరిగిందన్నారు.క్రమం తప్పకుండా రైతులు పొలాలను సందర్శించి వ్యవసాయశాఖ అధికారుల సలహాలతో నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వైరస్ తామర పురుగుల ద్వార వ్యాపిస్తుందన్నారు.ఈ వైరస్ వ్యాధి సోకిన మొక్కల ఎదుగుదల ఆగిపోయి గిడ న బారుతాయన్నారు. పూత పిందె కాయలు పక్వానికి రాక ముందే రాలిపోతాయన్నారు.ఈ వైరస్ తెగులుకు,నివారణకు థయామితాక్స మ్-40గ్రాములు,డైఫెంతిరా న్-250గ్రాములు,అసిటామిప్రిడ్-40 గ్రాములు,పిప్రోనిల్-400ఎంఎల్,స్పైనోసాడ్-60ఎంఎల్(ఎకరానికి) పైన తెలిపిన ఏదైనా ఒక పురుగుమందుతో వేపనూనె 1500 పిపి.యమ్‌ను లీటర్ నీటికి 5ఎంఎల్ చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు.గులాబీరంగు పురుగు నివారణకు సైపర్‌మేత్రిన్25ఈసీ 200ఎంఎల్ వేపనూనె1500 పిపియమ్500ఎంఎల్ ఎకరానికి చొప్పున పిచికారి చేయాలన్నారు.

**ADONI MUNICIPALITY**

Roc No. 07/2022-E1 e-Procurement Tender Notice Dt. 14.09.2022

Invites Tender Notice and under General Funds

Down loading Start date and Time :15-09-2022 @ 10.00 AM

Down loading End date and Time :29-09-2022 @ 3.00 PM

For futher details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in.Cell No.98499 06650

Sd/- Commissioner

ADONI Municipality

## రాష్ట్ర మానవ హక్కుల కమీషన చైర్మన్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్, 14,ప్రభాత వార్త :** కర్నూలు జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ గౌరవ జస్టిస్ ఎం సీతారామమూర్తి ని స్థానిక కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపిఎస్‌పుష్పగుచ్ఛంఅందజేసినమర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు



చిన్నమల్కాపురం ఉన్నతపాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినీలతో హెచ్‌ఎం యన్.రామనరసప్ప,హిందీ టీచర్ నూర్‌అహ్మద్

**డోన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త :** మండలంలోని చిన్నమల్కాపురం ఉన్నతపాఠశాలలో బుధవారం హెచ్‌ఎం యన్.నంసప్ప అధ్యక్షతన హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విదార్థులకు వక్తృత్వ,వ్యాసరచన,చిత్రలేఖన,పద్య, పాటల,నృత్య పోటీలను,హిందీకి సంబంధించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగా హెచ్‌ఎం యన్.నరసప్ప,హిందీ ఉపాధ్యాయుడు షేక్.నూర్‌అహ్మద్ బాషలు మాట్లాడుతూ హిందీ భాష యొక్క అవసరాన్ని,ప్రాముఖ్యతను,గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు షేక్.నూర్‌అహ్మద్‌బాష,శ్రీనివాసరెడ్డి,గంగాధర్,వేణుగోపాల్,నాగమణి పాల్గొన్నారు.

## ఆటో కార్మీకులకు వ్యక్తిగత భద్రత ఎంతో అవసరం -సి.ఐ.



సమావేశంలో మాట్లాడుతున్న సి.ఐ.

**నందికొట్కూరు,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** తమపై తమ కుటుంబాలు ఆధారపడి ఉంటాయన్న ఆలోచనలతో ఆటో కార్మీకులు తమ వ్యక్తిగత భద్రత కూడ చూచుకొని వాహానాలను నడపాలని పట్టణ సి.ఐ.విజయబాస్కర్ అన్నారు. బుధవారం టిటిడి కళ్యాణ మండపంలో ఏ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో ఆటో కార్మీకులకు అవగాహాన సదస్సు నిర్వహిఽంచారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిభంధనలు పాటించాలని, అలాగే ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు సహాకరించాలని, తొందరలో ప్రయాణికులు మరిచిన వస్తువులను నిజాయితీగా వారికి అందించి వారి మన్ననలు పొందాలన్నారు. మద్యం సేవించి వాహానాలు నడుపరాదని, మనం బాగుంటే మన కుటుంబం బాగుంటుంది అన్న ఆలోచనలతో నడపాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎన్.వి.రమణ, ఏఐటియుసి నాయకులు వి.రఘురాంమూర్తి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సెక్రటరీకి మెమో

**కర్నూలు మున్సిపాలిటి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** బుధవారపేట 36వ సచివాలయ శానిటేషన్ సెక్రటరీ యాగంటయ్యకు కమిషనర్ భార్గవ్‌తేజ మెమో ఇచ్చారు. సోమవారం మేయర్ బి వై రామయ్య 5వ డివిజన్లో అకస్మిక తనిఖీచేయగా యాగంటయ్య విధుల్లోకి రాలేదని తెలియడంతో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌పై అగ్రహం వ్యక్తం చేసి గైర్హాజరుకు సంబంధించి రాతపూర్వకంగా రాయించుకొని చర్యలు తీసుకోవాలని ఎం హెచ్ ఓకి అదేశించడంతో యూగంటయ్యకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

## గుట్కా స్వాదీనం - దీని విలువ రూ.4.91 లక్షలు



స్వాధీనం చేసుకున్న పొగాకు నిల్వలు

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నంద్యాల్లో పోలీసుల అకస్మిక దాడులు అధికమయ్యాయి. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో పట్టణలోని పలుచోట్ల పోలీసుల దాడుల్లో గుట్కాతో పాటు పిడి రైసు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలో నిషేధిత గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ సుబ్బరామిరెడ్డి, ఎసి పీరయ్యలు తెలిపారు. దీని విలువ దాదాపు రూ.4.91 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. చెరువుకట్టకు వెళ్లె దారిలో పవర్ మినరల్ వాటర్ ప్లాంట్ ఎదురుగా ఉన్న వినాయక విగ్రహాలు తయారుచేసే రెకుల షెడ్డులో ఒకచివరన ఉన్న చిన్నరూం నందు విలువ చేసిన నిషేధిత పొగాకు ఉత ్పత్తులను ఏవరో ఇచ్చిన సమాచారం మేరకు స్వాధీనం చేసుకున్నారు. కుమ్మరి శ్రీనివాసులు, ఉదయగిరి సూరిబాబుల నుండి ఈగుట్కా, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ యేసుదాసు, సయ్యద్ అమీర్ మోహిద్దిన్, కానిస్టేబుల్ నాగన్న, మనోహార్, రవికుమార్‌లు ఈదాడిలో పాల్గొన్నారు.

### ఉర్దూ యూనివర్శిటిలో రెండు, ఎనిమిది సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నగరంలోని డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటి డిగ్రీ విద్యార్థులకు రెండవ సెమిస్టర్, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ విద్యార్థులకు ఎనిమిదవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రారంభం అయినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 30వ తేది వరకు పరీక్షలు జరుగుతాయని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

## నూతన విద్యావిధానం విద్యార్థులకు ఎంతో ఉపయోకరం

-ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు

-రాయలసీమ యూనివర్శిటి వైస్ చాన్సలర్



వైస్ చాన్సలర్‌ను సన్మానిస్తున్న విద్యాసంస్థల అధినేత

**నంద్యాల విద్య, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనాడు ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానాన్ని ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రవేశపెట్టడంతో విద్యార్థులకు తరగతి బోధనతో పాటు సమాజానికి క్షేత్రస్థాయి సంబంధాలు మెరుగుపరచడానికి సామాజిక సేవకు ఎంతో ఉపయోగపడుతుందని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య ఆనందరావు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పిజి కళాశాల ప్రాంగణలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణరెడ్డి అధ్వర్యంలో సామాజిక సేవ - ప్రణాళిక అనే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మధుసూధన్‌వర్మ, యూనివర్శిటి రెక్టార్ సంజీవరాయుడు, నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, రామకృష్ణ విద్యాసంస్థల కళాశాల డైరెక్టర్ హేమంతరెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. నూతన క్షేత్రస్థాయిలో విద్యావిదానంలో అమలుచేసే కో కరికులం యాక్టివిటి సామాజిక సేవా ప్రణాళిక ప్రశిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యార్థికి సమాజిక అవగాహన లేని యెడల కేవలం గ్రంథ పరిజ్ఞానం ఉపయోగపడలేదని ఆ లోటును సరిచేయడానికి సిఎస్పీ అవసరమని చెప్పారు. సిఎస్పీ కార్యక్రమానికి విద్యార్థులకు గ్రేడులను కేటాయించారని విద్యార్థుల అశయసాధనకు, అభ్యుదయానికి విద్యాసంస్థలు మరింత క్రీయాశీలకంగా పనిచేయాలని తెలిపారు. విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈప్రణాళికను 2, 4, 5, 6 సెమిస్టర్ల యందు అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. 10 నెలల ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎడ్యూకేషన్ పాలసీ ప్రకారం విద్యార్థి క్షేత్రస్థాయిలో సామాజిక అనుభవ సాధనకు మేలు కలుగుతుందన్నారు. విద్యార్థులకు చుట్టుపక్కల ఏమి జరుగుతుందో తెలుసుకోవడం అవసరం. విద్యార్థులు ప్రాజెక్టు చేసి ఇంటింటా సర్వేచేసి టిపిటి ఇవ్వాలి. కమ్యూనిటి సర్వీసు తరువాత పరిశ్రమలలో సంబంధిత అఫీసర్ స్థితిగతులను ప్రభుత్వ పథకాలపై అవగాహన తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం ఆచార్య ఆనందరావుకు, ఆచార్య రామకృష్ణారెడ్డికి, ప్రిన్సిపాల్ శశికళకు, సంజీవరాయుడు,మధుసూదన్‌వర్మకు సన్మానం చేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, డైరెక్టర్ హేమంతరెడ్డి వందన సమర్పణతో విజయవంతంగా ముగిసింది.

# హైకోర్టు ఏర్పాటుపై బహిరంగ లేఖ

### సీనియర్ న్యాయవాదులు జయరాజు, ఓంకార్, ఎం.ఆర్ కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ ఇబ్రహీం

**కర్నూలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటు ఆవశ్యకత.ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా ఈ క్రింది వాటిని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాము.రాయలసీమ ప్రాంతంలో కర్నూలు లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటు చేయడం అన్నది ఒక చారిత్రాత్మక అవసరమే కాకుండా రాష్ట్రంలోనే మూడు ప్రాంతాల సమతుల్య అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. కర్నూల్ లో రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కొత్తది కాదు. 1937లో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నాయకుల మధ్యన జరిగిన చారిత్రాత్మక శ్రీబాగ్ ఒడంబడిక. ఇటీవలనే పార్లమెంటులో 26- 7- 2022న కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020 జనవరి నెలలో కర్నూలును న్యాయ రాజధానిగా ప్రతిపాదిస్తూ కేంద్రానికి పంపిందని అయితే దానితోపాటు శాసన రాజధాని మరియు పాలన రాజధాని ప్రతిపాదనలు ఉండడంతో అది అక్కడే ఆగిపోయింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు మారుస్తూ ఎటువంటి సమగ్ర ప్రతిపాదనలు పంపలేదని పైగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు ఉభయులు ఈ విషయమై అనగాహనకు వచ్చి ప్రతిపాదనలు పంపితే కేంద్రం దానిని ఆమోదిస్తుందని స్పష్టం చేయడం జరిగింది. కాబట్టి న్యాయవాదులు గా మేము రాష్ట్ర ప్రభుత్వానికి ఈ క్రింది ప్రతిపాదనలు చేస్తున్నాం.1. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలే కాకుండా కార్య రూపంలో రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు తరలించుటకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాల్సి ఉంది.2. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై శాసన రాజధాని మరియు కార్యనిర్వహక రాజధానితో సంబంధం లేకుండా కేవలం రాష్ట్ర హైకోర్టుకర్నూల్లో ఏర్పాటుకై ప్రతిపాదనలు తయారుచేసి రాష్ట్ర హైకోర్టుకు పంపి రాష్ట్ర హైకోర్టుతో సంప్రదింపులు జరిపి ఒక నిర్ణయానికి రావాల్సి ఉంది.3. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు హైకోర్టును కర్నూలుకు తరలించుటకు సంపూర్ణ సమ్మతి తెలియజేసినందున రాజకీయపరమైన ఇబ్బందులు లేవు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో రాష్ట్ర హైకోర్టును కర్నూలు తరలించుటకు ఆమోదముద్ర వేస్తూ ఈ ప్రతిపాదనలను వెంటనే ఆమోదించాలని, రాష్ట్ర హైకోర్టుకు మరియు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించాలి.4. అదేవిధంగా అసెంబ్లీ సమావేశంలో ఈ విషయం పైన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి అవసరమైతే 3-3-2022న రాష్ట్ర హైకోర్టు తీర్పు వల్ల ఏర్పడిన న్యాయ సంబంధమైన చిక్కులను తొలగించేందుకు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ ను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి పంపవలెను. దీనివల్ల ఉమ్మడి కర్నూలు జిల్లానే కాకుండా రాయలసీమ ప్రాంతం యొక్క సమతుల్య ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛ త్వరలోనే సాకారం అవుతుందని అందరూ ఆశిద్దాం.

# శాంతిభద్రత పరిరక్షణ పోలీసులదే జవాబుదారి : జిల్లా ఎస్పీ

-అర్ధ రాత్రి పట్టణంలో తనిఖీలు -బాస్ ఏవరోకాదు...జిల్లా ఎస్పీ



అర్థరాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులదే జవాబుదారి తనమని మంగళవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. బాస్ ఏవరో కాదు సాక్షాత్తు నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రఘువీర్‌రెడ్డి ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేస్తు పోలీసుల పనితీరు పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో సిసి కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అని చూశారు. సిసి కెమెరాల పనితీరుపై ఎప్పుడుకప్పుడు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. నంద్యాల రెండవ పట్టణ పోలీస్ పరిధిలోని పద్మావతీనగర్, టెక్కె, ఎస్‌బిఐ కాలనీల్లో పర్యటించి సెక్టార్-1, సెక్టార్-2 పోలీస్ అధికారులతో మాట్లాడారు. రాత్రి వేళ బీట్‌ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అసాంఘీక కార్యకలాపాల గురించి అరా తీశారు. బస్టాండ్ సమీపంలో మైనర్లు అటో నడిపితే వాటిని సీజ్ చేయాలని అదేశించారు. శ్రీనివాససెంటర్, రైల్వేస్టేషన్, పద్మావతీనగర్, వి మార్టు, బొమ్మలసత్రం బీట్‌లు నిర్వహిస్తున్న పోలీసులకు గట్టి హెచ్చరికలు ఇచ్చారు. పట్టణంలో నంబర్‌ప్లేట్లు లేనివాహానాలు సీజ్‌చేయాలని, రోజువారిగా వాటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అదేశించారు. గస్తీ నిర్వహించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి పటిష్టమైన సూచనలు ఆయన సూచించారు. రాత్రి వేళల్లో తిరిగే అనుమాన వ్యక్తులను విచారించాలన్నారు. గస్తీని ముమ్మరం చేయాలన్నారు. విధినిర్వహణలో గస్తీ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏప సెక్టార్‌లలో రూట్‌లో ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నైట్ డ్యూటిలో నిర్వహించే సెక్టార్ అఫీసర్లు మ్యాన్‌ప్యాక్ కలిగి తక్షణ రెపరెన్స్‌ను ఇవ్వాలని అదేశించారు. పట్టణ పరిరక్షణ పోలీసులదే బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రజలకు పోలీసులంటే నమ్మకాన్ని కలిగించాలన్నారు. ఈతనిఖీల్లో జిల్లా ఎస్పీతో పాటు సిఐలు వెంకటేశ్వర్‌రావు, ఇస్మాయిల్, ఎస్ఐలు, ఎఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

## పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య కుమారుడు చరణ్‌రెడ్డి మృతి



పుల్యాల చరణ్‌రెడ్డి మృతదేహం



ఫైల్‌ఫోటో

**పగిడ్యాల, సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని కొంపల్లి శ్యామల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ఏకైక కుమారుడు పుల్యాల చరణ్‌రెడ్డి (21) అత్మహత్యచేసుకుని బుధవారం మృతి చెందిన సంఘటన పలువురిని కలిచివేసింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి కుమారుడు పుల్యాల చరణ్‌రెడ్డి హైదరాబాద్‌లోని కొంపల్లి శ్యామలా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యను అభ్యషిస్తున్నారు. మంగళవారం రాత్రి కర్నూలు అర్‌సిరెడ్డి డిగ్రీకళాశాల కరస్పాండెంటు పుల్యాల రామచంద్రారెడ్డి అన్న కుమారుడైన పుల్యాల చరణ్‌రెడ్డి, సమీప బంధువు బన్నూరు రాజశేఖరెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని హోటల్‌లో రాత్రి భోజనం చేశారు. అనంతరం హైదరాబాదులో ఉన్న సమీప బంధువు బన్నూరు రాజశేఖరెడ్డి ఇంటికి వెళ్దాము రమ్మని చరణ్‌రెడ్డిని అహ్వానించారు. వద్దు హస్టల్‌కు వెళ్తాను అనీ చెప్పారు. బాబాయ్ రామచంద్రారెడ్డితో డబ్బులు ఫోన్‌పేచేయించుకున్నారు. అవసమైతే ఉదయం ఫోన్‌పేచేస్తానని చెప్పిన రామచంద్రారెడ్డి కర్నూలుకు తిరిగి వచ్చారు. చరణ్‌రెడ్డి హస్టలు వెళ్లారు. రూములో ఫ్యాన్ తిరగడంలేదని చరణ్‌రెడ్డి స్నేహితుడు సమీపంలోని రూముకు వెళ్లారు. చరణ్‌రెడ్డి ఒక్కడే రూములో పండుకున్నారు. అయితే బుధవారం ఉదయం 6.30గంటలకు స్నేహితుడు రూము తలుపు కొడితే తెరవలేదు. అనంతరం 7.15గంటలకు వచ్చి మళ్లీ తలుపు కొడితే లేవలేదు. అనుమానం వచ్చి కిటికిలోంచి చూడగా మృతి చెందినట్లు తెలియడంతో గదివాకిలి భలవంతంగా తీసి చూసేలోపు మృతదేహం కనిపించింది. సమాచారం పగిడ్యాలలోనున్న తల్లిదండ్రులైన జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డికి సమాచారం అందించారు. ఏకైక కుమారుడు మృతి వార్త తెలియడంతో కన్నీరుమున్నీరైపోయారు. చరణ్‌తో కలిసి బోజనం చేసి వచ్చాను ఇలా మృతి చెందుతాడనీ అనుకోలేదనీ బాబాయిరామచంద్రారెడ్డి కన్నీరు పర్యంతమయ్యారు. ఎందుకు ఇలా చేశాడనీ అంతుబట్టడంలేదనీ, మంచిగా చదువుతాడు, సౌమ్యుడు, పదిమంది మంచిని కోరుకునే వాడు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామనీ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి మంచి యువకుడు మృతి చెందడం పట్ల తోటి స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చరణ్‌మృతితో పగిడ్యాలలో విషాదచాయలు అలుముకున్నాయి. హైదరాబాదులోని గాంధీ అసుపత్రికి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం చరణ్‌రెడ్డి మృదేహం తరలించారు. సమాచారం తెలుసుకున్న బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మిడుతూరు, జూపాడు బంగ్లా జెడ్పీటిసీలు యుగంధరరెడ్డి, పోచా జగదీశ్వరెడ్డి, నందికొట్కూరు పురపాలకసం ఘం చైర్మెన్ దాసి సుధాకరరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, పలువురు రాజకీయ నాయకులు హైదరాబాదు వెళ్లి చరణ్‌రెడ్డి మృతదేహం సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. పగిడ్యాలకు చరణ్‌రెడ్డి మృతదేహం రాత్రికి చేరుకుంటుం దనీ బందువులు తెలిపారు. గురువారం చరణ్‌రెడ్డి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## జిల్లాలో స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం

- లింగనిర్ధారణ ఎంపిక చట్టరీత్యా నేరం



జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లాలో స్కానింగ్ సెంటర్లలో బ్రూణ హత్యలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యవైద్యశాఖ అధికారి డా.వెంకటరమణ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా లెవెల్ అడ్వజర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. డిఎల్ఎసి కమిటీ సభ్యుల సహకారంతో పిసి మరియు పిఎన్‌డిటి యాక్టు గురించి వివరంగా చర్చించడం జరిగింది. జిల్లాలో ప్రభుత ్వం నమోదుచేయకుండా స్కానింగ్ సెంటర్లు నడిపితే స్కానింగ్ సెంటర్లు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో బ్రూణహత్యలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. లింగనిర్ధారణ ఎంపి చట్టరీత్యా నేరమని మొదటిసారి లింగనిర్ధారణ ఎంపిక చేసినవారికి చేయించుకున్న వారికి మొదటిసారి మూడు సంవత ్సరాలు జైలుశిక్ష, రూ. 10 వేలు జరిమాన విధించడం జరుగుతుంది. రెండవ సారి అదే తప్పు జరిగితే 5 సంవత ్సరాలు జైలు, రూ.50 వేలు జరిమాన విధించడం జరుగుతుంది. వీరితో పాటు తప్పుచేసిన వైద్యులకు శిక్షలతో లపాటు వైద్యపట్టాను ఐదు సంవత ్సరాలు నిలిపివేయడం జరుగుతుంది, వైద్యులు రెండవసారి తప్పుచేస్తే వైద్యపట్టా శాశ్వతంగా రద్దుచేయడం జరుగుతుందని తెలియజేశారు.

## 26వ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమం

- మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కల్లూరు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ 26వ వార్డు పరిధిలో గల కృష్ణానగర్,శివశంకర్ కాలనీలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆధ్వర ్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రభుత్వానికి,వైసీపీ ప్రభుత్వానికి తేడాలను ప్రజలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వంలో పెట్రోల్,డీజిల్,నిత్యావసర సరుకులు,బస్సు చార్జీలు,కరెంట్ చార్జీలు మరియు ఎరువుల చార్జీలు విపరీతంగా పెంచారని అదే విధంగా ప్రజల సొమ్మును పన్నుల రూపంలో దోచుకుంటున్నారని ప్రజలకు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు ఇన్‌చార్జ్ బీసన్న,రవి,శ్రీను,కంచర్ల విశ్వం,మహమ్మద్ రఫీ,నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,సౌజన్య,మహేష్‌గౌడ్,మధు,గంగాధర్ గౌడ్,రామకృష్ణ,రవి ప్రకాష్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిక్కనరసింహాయ్య తాత 39వ తిరుణాల మహోత్సవం



**వెల్దుర్తి,సెప్టెంబర్14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలో ఎన్‌హెచ్44 నెంబర్ గల జాతీయరహాదారి ప్రక్కన వెలసిన తిక్కనరసింహాయ్యతాత దేవ స్థానంలో బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షులు జి.సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిక్కనరసింహాయ్యతాత 39వ తిరుణాల మహోత్సవం అశేషభక్తజనుల నడుమ నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం ధూపదీప నైవేద్యం,మహామంగళహారతి ఇచ్చారు.భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.రాత్రి 10-30 నిమిషాల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు అఖండ భజన కార్యక్రమం,నందికోల సేవలు నిర్వహించారు.రాష్ట్రస్థాయి భజన పోటీల్లో మొదటిబహుమతి రూ.12 వేలు,రెండోబహుమతి రూ.10వేలు,మూడోబహుమతి రూ.8వేలు,నాలుగోబహుమతి రూ.6వేలు,ఐదోబహుమతి రూ.4వేలు,ఆరవబహుమతి రూ.3వేలు,ఏడోబహుమతి రూ.2,500,ఎనిమిదవబహుమతి రూ.1వెయ్యి,తొమ్మిదవ బహుమతి రూ.500 గెలుపొందిన విజేతలకు దాతలచే బహుమతులు ప్రధానం ఉంటుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఎస్సై రామమోహన్‌రెడ్డి సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఒక్కఛాన్స్ ముఖ్యమంత్రిని సాగనంపండి : మాజీ ఎమ్మెల్యే భూమా



గోస్పాడు మండలం నెహ్రూనగర్‌లో భూమా

**నంద్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఒక ఛాన్స్ పేరుతో పేదల నడ్డివి రుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని పేదవాడి రక్తం తాగే పరిస్థితి తెచ్చిన ఈయనను గద్దెదించేందుకు టిడిపి కార్యకర్తలు సిద్దంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. టిడిపి అదిష్టానం పిలుపుమేరకు బాదుడే బాదుడు కార్యక్రమం బుధవారం గోస్పాడు మండలం నెహ్రూనగర్‌లో నిర్వహించారు. గ్రామంలో భూమాకు ఘనస్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం నష్టదాయకమయిందని, నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ఇబ్బందిపడుతున్నామన్నారు. భూమా మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచుల నిధులు ఒక్కఛాన్స్ ముఖ్యమంత్రి వారికి అందించకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు రోగాలతో అల్లాడిపోతున్నారని మూడు సంవత ్సరాల్లో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ముఖ్యమంత్రి సంక్షేమం అంటూ విద్యుత్, రవాణా, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదవాడి నడ్డివిరుస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసేందుకు ప్రతిఒక్కరు కలిసికట్టుగా కృషిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి వెలగొండారెడ్డి, మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయార్టి భవనాల నిర్మాణాల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్



**నంద్యాల,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రయార్టి భవనాల నిర్మాణాల్లో అలసత్వం, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఇంజనీర్ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో విసి హాల్‌లో భవననిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహిఽంచారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1083 భవనాల నిర్మాణాల్లో కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు తదితర భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. సిమెంట్, ఇసుక, స్టీలు తదితర మెటీరియల్ కొరత లేకుండా ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు పూర్తికావాలన్నారు. ఏ ఒక్కభవన నిర్మాణాం బిలో బేస్‌మెంట్‌స్థాయిలో ఉండకూడదన్నారు. బిలో బేస్‌మెంట్‌లో ఉన్న భవనాలను పునాదుల స్థాయికి ఆ తరువాత రూఫ్‌స్థాయికి రూఫుస్థాయిలో ఉన్న భవనాలు పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. అధికారులు ప్రత్యేక శ్రద్దతీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పంచాయి తీరాజ్ ఎస్ఇ రాంమోహన్, ఇఇలు, డిఇలు పాల్గొన్నారు.

## సచివాలయాలను అకస్మిక తనిఖీచేసిన జాయింట్ కలెక్టర్



సచివాలయాలు తనిఖీచేస్తున్న జేసి

**నంద్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సచివాలయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని చాగలమర్రి మండలం, మల్లేవేముల, పెద్దబోధనం, చాగలమర్రిలోని 1 నుంచి 5 సచివాలయాలను అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. సచివాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సంక్షేమం కోసం ఈసచివాలయాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండాలని, సేవ చేయాలనే తపనతో ఉద్యోగుల పనితీరు ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో 540 పనులను సచివాలయాల ద్వారానే చేపట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ప్రతిపని కూడ సచివాలయాల ద్వారా జరుగుతుందని తెలిపారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత రికార్డులను, రిజిస్ట్రర్‌లను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గోనెగండ్ల సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె ఎల్లెల్సీ కాలువ దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయ మాదన్న (45) అనే వ్యక్తి చెందినట్లు ఎస్ఐ మోహన్ కిశోర్‌రెడ్డి తెలిపారు.అందించిన సమాచారం మేరకు హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన బోయ మాదన్న కు భార్య వరలక్ష్మి,ఒకరు కుమారుడు,ఒక కూతురు ఉన్నారు.అయితే ఆయన ఉదయం తన ద్విచక్రవాహనంలో తన స్వంత పనులకోసం ఎమ్మిగనూరు వెళ్లాడు అక్కడ పనులు ముగించుకొని తన వాహనంపై హెచ్ కైరవాడి కి వస్తుండగా గాజులదిన్నె క్రాస్ రోడ్డు దగ్గర ఉన్న ఎల్లెల్సీ కాలువ దగ్గరకు రాగానే కర్నూలు నుంచి ఎమ్మిగనూరు కు వెలుతున్న బొలోరో వాహనం అతి వేగంగా వచ్చి బోయ మాదన్న ను ఢీ కొట్టింది.దీంతో మాదన్నకు తీవ్రగాయాలయ్యాయి.రక్తం స్రావం ఎక్కువగా కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందిదు.మృతుడి భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.